జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

కృష్ణ | బుధవారం 29 ఏప్రిల్ 2026 | సంపుటి : 01 | సంచిక :95 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,
విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి
Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## డిజిటల్ అరెస్టు మోసాలకు
# కేంద్రం చెక్?

- ఇకపై వాట్సాప్‌లో సిమ్ బైండింగ్, లోగో డిటెక్షన్ ఫీచర్లు!
- డిజిటల్ అరెస్టు మోసాలపై కేంద్రం ఉక్కుపాదం
- 9400 వాట్సాప్ ఖాతాలపై బ్యాన్
- సుప్రీంకోర్టుకు సమగ్ర నివేదిక

2లో



## మతం మారితే
# ఎస్సీ హోదా పోతుంది

- పాస్టర్ కుల ధ్రువపత్రాన్ని రద్దు చేయండి: హైకోర్టు ఆదేశం
- పాస్టర్ ఆనంద్ ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేయాలని కోరుతూ రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై స్పందించిన హైకోర్టు
- కౌంటర్ వేయాలని ప్రతివాదులను ఆదేశించిన ధర్మాసనం
- విచారణ జూన్ 18కి వాయిదా




**విశాఖపట్నం**

పాస్టర్ చింతాడ ఆనంద్ మోసపూరితంగా పొందిన ఎస్సీ సర్టిఫికేట్‌ను రద్దు చేసేలా అధికారులను ఆదేశించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ కేసులో బాధితుడు అక్కల రామిరెడ్డి దాఖలు చేసిన వ్యాజ్యంపై ఏపీ హైకోర్టు స్పందించింది. పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, బాపట్ల జిల్లా కలెక్టర్, సంయుక్త కలెక్టర్, పిట్లలవానిపాలెం తహశీల్దార్‌కు నోటీసులు జారీ చేసింది. విచారణను జూన్ 18కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఇటీవల ఈమేరకు ఉత్తర్వులు ఇచ్చారు. క్రైస్తవ మతంలోకి మారిన పాస్టర్ చింతాడ ఆనంద్ బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం కొత్తపాలెం గ్రామానికి చెందిన అక్కల రామిరెడ్డి, - మిగతా3లో



## సిక్కిం అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంది

- ఆ విధానాలకు కేంద్రం కట్టుబడి ఉంది
- సిక్కిం పర్యటనలో ప్రధాని మోదీ
- రాష్ట్ర ఆవిర్భావ ముగింపు వేడుకల్లో ప్రసంగించిన మోదీ
- 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' స్ఫూర్తిని సిక్కిం అద్భుతంగా ప్రతిబింబిస్తోంది
- కాంగ్రెస్‌పై విమర్శలు

2

## రాష్ట్రంలో మరో చారిత్రక ఘట్టం
# ఆవిష్కృతం




- గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్..
- దేశానికే గ్రోత్ గ్రోత్ ఇంజన్ విశాఖ
- పెట్టుబడుల్లోనే కాదు.. ప్రాజెక్టుల గ్రౌండింగులోనూ ఏపీనే నెంబర్--1
- గూగుల్ క్లౌడ్ ఇండియా ఏఐ హబ్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు
- విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్‌కు శంకుస్థాపన
- భూమిపూజ చేసిన కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్

**విశాఖపట్నం**

సెర్చ్ గ్రోత్ ఇంజన్‌గా మొదలైన గూగుల్.. విశాఖలో ఏర్పాటు చేయబోతున్న సెంటర్ ద్వారా దేశానికే గ్రోత్ ఇంజిన్ కాబోతోందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. టెక్నాలజీ రంగంలో ఏపీలో కొత్త శకానికి శ్రీకారం చుడుతున్న రోజుగా 2026 ఏప్రిల్ 28వ తేదీ గుర్తుండి పోతుందని చెప్పారు. గూగుల్ క్లౌడ్ ఏఐ హబ్ ఏర్పాటుకు మంగళవారం విశాఖపట్నంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్, గూగుల్ గ్లోబల్ ఇన్ ఫ్రా, క్లౌడ్ వైస్ ప్రెసిడెంట్ బికాస్ కోలే శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమంలో ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్, - మిగతా3లో

## తాగునీటి సమస్య పరిష్కారానికి
# కంట్రోల్ రూమ్



- మూడు శాఖలు సమన్వయం చేసుకునేలా చర్యలు
- రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టం
- మీడియా సమావేశంలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్

**అనంతపురం**

తాగునీరు, విద్యుత్ సమస్య రాకుండా వెంటనే స్పందించేందుకు మూడు శాఖలతో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. అనంతపురం నగరంలోని ఆర్.అండ్.బి అతిథి గృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో గూగుల్ డేటా సెంటర్ ప్రారంభించడం ఒక చారిత్రాత్మక ఘట్టమని, దీనివల్ల భవిష్యత్ తరాలకు ఎంతో మేలు జరుగుతుందనీ ఆన్నారు. జిల్లాలో శ్రీరామరెడ్డి తాగునీటి పథకం, శ్రీ సత్యసాయి వాటర్ బోర్డు స్కీమ్, సిపిడబ్ల్యూ స్కీమ్స్, గ్రామస్థాయిలో పథకాల - మిగతా3లో

## ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ఆలోచన లేదు

- బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారన్న ఊహాగానాలను తోసిపుచ్చిన కేంద్రం
- "పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదు"

2



## రాజకీయాల కోసమే రిజర్వేషన్ బిల్లు

- ఆ పాపానికి మోదీ ప్రాయశ్చిత్తం చేసుకునే సమయం వచ్చింది: కాంగ్రెస్
- లోక్‌సభలో ప్రస్తుత సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్
- ఆల్ పార్టీ సమావేశం నిర్వహించాలని కేంద్రాన్ని కోరిన జైరాం రమేశ్

2






## ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీలో
# మాస్ కాపీయింగ్

- కెమెరాల కళ్లకు చిక్కిన 20 మంది వైద్య విద్యార్థులు
- ఎన్టీఆర్ ఆరోగ్య వర్సిటీ వార్షిక పరీక్షల్లో మాల్ ప్రాక్టీస్
- నిఘా కెమెరాల కళ్లకు చిక్కిన 20 మంది వైద్య విద్యార్థులు
- పరీక్షలు పారదర్శకత విషయంలో రాజీపడొద్దన్న మంత్రి సత్యకుమార్

2

## ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు
# విజనరీకి హ్యాట్సాఫ్

- విజనరీ నాయకత్వం ఉన్న చంద్రబాబుతో ఏపీ అభివృద్ధి సాధ్యం
- విశాఖను ఇకనుంచి ఏఐ పట్నంగా పిలవాలి
- గూగుల్ ఏఐ డేటా సెంటర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్
- చంద్రబాబు, లోకేశ్ చొరవ, నిరంతర కృషి వల్లే ఇది సాధ్యమవుతోంది
- విజనరీ నాయకత్వం ఉన్న చంద్రబాబుతో ఏపీ అభివృద్ధి సాధ్యం




**అమరావతి**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ఏఐ పట్నం కాబోతుందని కేంద్రమంత్రి అశ్వినీవైష్ణవ్ అన్నారు. దేశం గర్వించే విజనరీ లీడర్ చంద్రబాబు కితాబిచ్చారు. గతంలో సైబరాబాద్ నిర్మించారని, ఆయన నిర్మించిన సైబర్ టవర్ ఐటీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. మరోసారి చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం ఐటీపట్నం కాబోతోందని ధీమా వ్యక్తం చేశారు. విశాఖ జిల్లా తర్లువాడలో గూగుల్ ఏఐ డేటా సెంటర్ నిర్మాణానికి భూమి పూజ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. " విశాఖను ఇకనుంచి ఏఐ పట్నంగా పిలవాలి. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబు విజనరీకి హ్యాట్సాఫ్. సాంకేతికరంగంలో నూతన ఆవిష్కరణలకు తపన చాలా అవసరం. చంద్రబాబు, లోకేశ్ చొరవ, నిరంతర కృషి వల్లే ఇది - మిగతా3లో



## మే రెండో వారంలో భారత్‌కు
# ఎస్-400 గగనతల వ్యవస్థలు

- పాక్ సరిహద్దుల్లోనే మోహరింపు
- పాకిస్థాన్ నుంచి వచ్చే ముప్పును నిర్మూలించేందుకు రాజస్థాన్‌లోని సరిహద్దు వెంబడి వీటిని మోహరించనున్నట్లు వెల్లడి
- వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎన్నడూ ఉపరితలంపై నుంచి గగనతల లక్ష్యాన్ని ఛేదించింది లేదు.

2

# సిక్కిం అభివృద్ధిని కాంగ్రెస్ అడ్డుకుంది



సిక్కిం పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. సిక్కిం అభివృద్ధిని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు అడ్డుకున్నాయని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చాకే అభివృద్ధి మళ్లీ పుంజుకుందని అన్నారు. మతం, రాజకీయాల పేరుతో దేశాన్ని విడగొట్టే ప్రయత్నాలు జరుగుతున్న తరుణంలో హిమాలయ రాష్ట్రమైన సిక్కిం జాతి ఐక్యతను సగర్వంగా చాటిచెబుతోందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 'ఏక్ భారత్ - శ్రేష్ఠ్ భారత్' స్ఫూర్తిని సిక్కిం అద్భుతంగా ప్రతిబింబిస్తోందని ప్రశంసించారు. సిక్కిం రాష్ట్ర ఆవిర్భావించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన వేడుకల్లో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'బీజేపీ ప్రభుత్వం ఇప్పుడు సాధిస్తున్న అభివృద్ధి చాలా ముందే సాధ్యమయ్యేది. కానీ వరుసగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వాలు సిక్కిం అభివృద్ధిని అడ్డుకున్నాయి. అభివృద్ధి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశాయి. సివోక్-రాంగ్పో రైల్వే ప్రాజెక్టు 2008-09లోనే ఆమోదం లభించినప్పటికీ, క్షేత్రస్థాయిలో ఎలాంటి పురోగతి లేదు. కేవలం పేపర్ మీదనే పనులు జరిగాయి. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి జోరందుకుంది. తొలిసారిగా సిక్కింకు రైలు రాబోతోంది' అని ప్రధాని మోదీ అన్నారు.

**ఈశాన్య రాష్ట్రాలు దేశానికే అష్టలక్ష్మి : మోదీ**

సిక్కిం, ఈశాన్య ప్రాంతం మన దేశానికి ముఖ్య భాగాలే కాదని, అవి అష్టలక్ష్మి లాంటివి అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. యాక్ట్ ఈస్ట్ పాలసీతో పాటు, ఈశాన్య ప్రాంత అభివృద్ధికి యాక్ట్ ఫాస్ట్ విధానాన్ని కూడా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. వివిధ రంగాలకు చెందిన 30కి పైగా ప్రాజెక్టులను ప్రారంభించినట్లు తెలిపారు. సిక్కింలో కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందనట్టు చెప్పారు. మౌలిక సదుపాయాల కల్పన ద్వారా సిక్కింకు దేశంలోని ఇతర ప్రాంతాలతో మరింత సులభమైన రవాణా సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని వివరించారు. సిక్కిం సహా ఈశాన్య రాష్ట్రాలన్నీ భవిష్యత్ వృద్ధికి, సుస్థిర అభివృద్ధికి కేంద్రాలుగా మారనున్నాయని ప్రధాని ఉద్ఘాటించారు.

**'పర్యాటక రంగమే సిక్కిం బలం'**

సిక్కిం ఆర్థిక వృద్ధికి పర్యాటక రంగమే కీలకమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. 'దేశ మొత్తం విస్తీర్ణంలో 1 శాతం కూడా లేని సిక్కింలో, 25 శాతం వృక్ష జాతులు ఉన్నాయి. 500కు పైగా పక్షుల జాతులు, 700కు పైగా సీతాకోకచిలుకలు, అరణ్య సంపద, అలాగే కాంచెంజుంగా పర్వత మహిమ సిక్కింను ప్రత్యేకంగా నిలబెడుతున్నాయి. ప్రకృతి సౌందర్యం వల్ల పర్యటకులు మళ్లీ మళ్లీ రావాలనుకునే రాష్ట్రంగా సిక్కిం నిలుస్తోంది. రాష్ట్రంలోని రోడ్ల పరిశుభ్రత, గాలి స్వచ్ఛత చూస్తుంటే, ఇక్కడి ప్రజలు ప్రకృతి పరిరక్షణకు నిజమైన బ్రాండ్ అంబాసిడర్లు అని స్పష్టమవుతోంది. నేను ఆర్కిడేరియంను సందర్శించా. అక్కడ చాలా సమయం గడిపాను. ప్రకృతి ప్రేమికులైన పర్యటకులకు నేను చెప్పేది ఆర్కిడ్లను చూడకపోతే, వారు ఏమీ చూడనట్లే. ఈ సంవత్సరం సిక్కిం అన్ని పర్యాటక రికార్డులను బద్దలు కొడుతుందని నేను విశ్వసిస్తున్నా' అని ప్రధాని మోదీ తెలిపారు.

**పలు కీలక ప్రాజెక్టులు ప్రారంభం**

సిక్కిం రాష్ట్ర స్థాపన వేడుకల ముగింపు సందర్భంగా రూ.4వేల కోట్లకు పైగా విలువైన పలు కీలక అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని ప్రారంభించారు. ఈ ముగింపు వేడుకల సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అబ్బురపరిచాయి. ముఖ్యంగా భారత పటం ఆకారంలో పలువురు కళాకారులు చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. సిక్కింలో మౌలిక సదుపాయాలు, కనెక్టివిటీ విద్య, విద్యుత్, పట్టణాభివృద్ధి, పర్యావరణం, పర్యాటకం, వ్యవసాయం వంటి విస్తృత రంగాలకు సంబంధించిన ప్రాజెక్టులున్నాయి.

# డిజిటల్ అరెస్టు మోసాలకు కేంద్రం చెక్?



దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్టు మోసాలపై సుప్రీంకోర్టు ఆందోళన వ్యక్తం చేసిన నేపథ్యంలో వాటిని అరికట్టేందుకు కేంద్రం నడుంబిగించింది. ఇందుకోసం పలు నిబంధనలు ప్రతిపాదించి, తాజాగా దానికి సంబంధించిన ఓ నివేదికను అత్యున్నత న్యాయస్థానానికి సమర్పించింది. డిజిటల్ అరెస్టు మోసాల కట్టడికి బయోమెట్రిక్ సిమ్ వెరిఫికేషన్, అనుమానాస్పద బ్యాంకు ఖాతాల నిలిపివేత మొదలైన చర్యలు చేపట్టనున్నట్లు అందులో పేర్కొంది.

డిజిటల్ అరెస్ట్ స్కామ్‌ల ముప్పును ఎదుర్కొనేందుకు టెలికాం నియంత్రణ సంస్థలు, సర్వీస్ ప్రొవైడర్లు, ఆర్‌బీఐ, టెక్ సంస్థలు, సీబీఐ సహకారంతో పలు చర్యలు చేపట్టినట్లు కేంద్రం సుప్రీంకోర్టుకు తెలిపింది. ఇందులో భాగంగా డిజిటల్ అరెస్టు మోసాలకు, నేరాలకు పాల్పడుతున్న 9,400 వాట్సాప్ ఖాతాలను నిషేధించినట్లు వెల్లడించింది. వాస్తవానికి దేశంలో పెరుగుతున్న డిజిటల్ అరెస్టు కేసులను అరికట్టేందుకు తగు చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఫిబ్రవరి 9న ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖ పరిధిలోని ఇండియన్ సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ (14సీ) ఒక సమగ్ర నివేదికను రూపొందించింది.

**సుమోటోగా విచారణ**


సీజేఐ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం డిజిటల్ అరెస్టులతో సహా ఆన్‌లైన్ మోసాలపై సుమోటోగా విచారణ చేపట్టింది. డిజిటల్ అరెస్టు కేసుల్లో నష్టపోయిన వారికి తగు పరిహారం అందించేందుకు ఒక ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించాలని, ఇందుకోసం ఆర్‌బీఐ, టెలికమ్యునికేషన్ విభాగం, ఇతర సంస్థలను సంయుక్తంగా సమావేశం నిర్వహించాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలోనే అటార్నీ జనరల్ ఆర్?.వెంకటరమణి ప్రభుత్వం తరఫున తాజా నివేదికను సుప్రీం కోర్టు ముందు దాఖలు చేశారు. ఇందులో ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు వాట్సాప్‌పై తీసుకున్న చర్యలను వివరించారు.

"ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ, డీవోటీ ఆదేశాల మేరకు, వాట్సాప్? డిజిటల్ అరెస్టు స్కామ్‌లపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఈ స్కామ్‌లపై అత్యంత కఠినమైన పద్ధతులను ఉపయోగించి దర్యాప్తు నిర్వహించింది. ముందుగా 'సీడ్ సిగ్నల్స్ గుర్తించడం ∩ నెట్‌వర్క్‌లను మ్యాప్ చేయడం ∩ మొత్తం నెట్‌వర్క్‌పై చర్యలు తీసుకోవడం ∩ ఆటోమేటెడ్ డిఫెన్స్ నిర్మించడం' లాంటి చర్యలు తీసుకుంది. దీని ద్వారా డిజిటల్ అరెస్టులతో ప్రమేయం ఉన్న 9400 ఖాతాలను బ్యాన్ చేసింది" అని సదరు నివేదికలో పేర్కొన్నారు.

**వినియోగదారుల రక్షణ కోసం!**

నివేదిక ప్రకారం, "వినియోగదారుల రక్షణ కోసం వాట్సాప్ పలు ఫీచర్స్‌ను తీసుకొచ్చింది. ముఖ్యంగా ప్రొఫైల్ పిక్చర్‌లలో అధికారిక పోలీసు లేదా ప్రభుత్వ చిహ్నాలను ఉపయోగిస్తున్న ఖాతాలను తొలగించే లోగో డిటెక్షన్ వ్యవస్థలు తీసుకొచ్చింది. కొత్తగా క్రియేట్ చేసిన వాట్సాప్ అకౌంట్ల నుంచి కాల్ వస్తే, యూజర్లను హెచ్చరించే ఫీచర్‌ను వాట్సాప్ తీసుకురానుంది. అలాగే అనుమానాస్పద కాల్స్ వచ్చినప్పుడు వారి ప్రొఫైల్ ఫొటోలు కనిపించకుండా ఆటోమేటిక్‌గా హైడ్ చేసే ప్రక్రియను త్వరలో ప్రవేశపెట్టనుంది. అలాగే ఫోన్‌లో కేవైసీ పూర్తయిన సిమ్ కార్డు ఉంటేనే వాట్సాప్ పనిచేసేలా "సిమ్ బైండింగ్" విధానాన్ని 4 నుంచి 6 నెలల్లో అమలు చేస్తామని వాట్సాప్ తెలిపింది. ఇక అనుమానాస్పద, మోసపూరిత సిమ్ కార్డులను గుర్తించిన 2 నుంచి 3 గంటల్లోనే వాటిని బ్లాక్ చేసేలా చేయడానికి కట్టుబడి ఉన్నట్లు డీవోటీ పేర్కొంది. సిమ్ కార్డుల జారీలో పారదర్శకత కోసం 'బయోమెట్రిక్ ఐడెంటిటీ వెరిఫికేషన్ సిస్టమ్'ను 2026 డిసెంబర్ నాటికి అమలు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. రూ.10 కోట్లకు పైగా నష్టం వాటిల్లిన డిజిటల్ అరెస్టు కేసులను సీబీఐ నేరుగా విచారణకు స్వీకరించనుంది. ప్రస్తుతం గుజరాత్, ఢిల్లీకి చెందిన 3 ప్రధాన కేసులను సీబీఐ రీ-రిజిస్టర్ చేసింది. ఇందులో ఢిల్లీకి చెందిన ఓ బాధితుడు ఏకంగా రూ.22.92 కోట్లు కోల్పోవడం గమనార్హం. మనీ మ్యూల్ (డబ్బు మళ్లింపు) కార్యకలాపాలను అరికట్టేందుకు అనుమానాస్పద లావాదేవీలను తాత్కాలికంగా నిలిపివేసేలా ఆర్‌బీఐ ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్ (ఎస్‌ఓపీ)ని సిద్ధం చేసింది. ఈ నివేదికను రికార్డుల్లోకి తీసుకోవాలని హోంశాఖ సుప్రీంకోర్టును కోరింది. అంతేకాదు ప్రభుత్వం ఈ నివేదికలో, టెలికాం నిబంధనలను కఠినతరం చేయాలని, వాట్సాప్ వంటి సంస్థలు తమ హామీలను సకాలంలో నెరవేర్చాలా ఆదేశాలు ఇవ్వాలని సుప్రీంకోర్టును కోరింది.

# రాజకీయాల కోసమే రిజర్వేషన్ బిల్లు



ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై కాంగ్రెస్ పార్టీ విమర్శలు గుప్పించింది. మహిళలను రాజకీయ ప్రయోజనాల కోసం వినియోగించిన పాపానికి ఇప్పుడు ప్రధాని మోదీ ఇప్పుడు ప్రాయశ్చిత్తం చేసుకునే సమయం వచ్చిందని పేర్కంది. లోక్‌సభలో ప్రస్తుత సీట్లతోనే మహిళా రిజర్వేషన్ అమలు చేసే విధానంపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ కేంద్రాన్ని కోరారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

'లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనను ఆమోదించాలనే మోదీ కుటిల ప్రయత్నాన్ని ప్రతిపక్షాలు ఐక్యత వల్ల ఘోరంగా విఫలమైంది. ప్రతిపక్షాలు డిమాండ్? చేస్తున్న పనిని ప్రధాని మోదీ చేయాల్సి సమయం ఆసన్నమైంది. నారీ శక్తి వందన్ అధినియమ్ 2023 అమలుపై స్పష్టత తీసుకురావాలి. ఈ చట్టం ఏప్రిల్ 16, 2026 రాత్రి ఆలస్యంగా నోటిఫై చేశారు. 2029 నుంచి ప్రస్తుత లోక్‌సభ 543 సీట్లతోనే మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం, అవసరం, తప్పనిసరి' అని జైరాం రమేశ్ తెలిపారు.

**'మహిళా రిజర్వేషన్ అసలు లక్ష్యం కాదు'**

ప్రత్యేక పార్లమెంట్ సమావేశంలో మహిళా రిజర్వేషన్ అసలు లక్ష్యం కాదని జైరాం రమేశ్ ఆరోపించారు. డిలిమిటేషన్ ద్వారా రాజకీయ ప్రయోజనం పొందడమే ప్రధాన ఉద్దేశమని అన్నారు. ప్రధాని రాజకీయ రక్షణ కోసం డిలిమిటేషన్‌ను ముందుకు తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించారు. మహిళలను రాజకీయ అజెండా కోసం వినియోగించిన తప్పును సరిదిద్దుకుని, వారికి న్యాయం చేయాల్సిన సమయం వచ్చిందని తెలిపారు. ప్రస్తుత లోక్‌సభ సీట్లలోనే మహిళా రిజర్వేషన్ అమలు చేయడానికి వర్షాకల సమావేశంలో లేదా అంతకంటే ముందే బిల్లు తీసుకురావాలని కోరారు.

**రాజ్యాంగ సవరణ బిల్లు ఓటమి**

మహిళా రిజర్వేషన్ అమలు కోసం కేంద్రం తీసుకువచ్చిన రాజ్యాంగ (131వ సవరణ) బిల్లు ఇటీవల లోక్‌సభలో ఓడిపోయింది. 28 మంది సభ్యులు ఓటింగ్‌లో పాల్గొనగా, 298 మంది అనుకూలంగా, 230 మంది వ్యతిరేకంగా ఓటు వేశారు. 2/3 మెజారిటీ కోసం 352 ఓట్లు అవసరమయ్యాయి. ఈ బిల్లులో భాగంగా లోక్‌సభ సీట్లను 543 నుంచి 816కి పెంచి, 2011 జనగణన ఆధారంగా డిలిమిటేషన్ చేసి, 2029 ఎన్నికలకల్లా మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది. అలాగే రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల అసెంబ్లీలలో కూడా సీట్ల సంఖ్య పెంచి 33 శాతం మహిళలకు రిజర్వేషన్ కల్పించాలని భావించింది.

**బాక్సైట్ తవ్వకాల విషయంలో కేంద్రంపై విమర్శలు**

మరోవైపు, ఒడిశాలో బాక్సైట్ తవ్వకాల ప్రాజెక్టు గురించి జరుగుతున్న గిరిజనుల నిరసనల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వాన్ని జైరాం రమేశ్ తీవ్రంగా విమర్శించారు. రాయగడ, కళహాండీ జిల్లాల్లోని సిజిమాలి ప్రాంతంలో చేపడుతున్న తవ్వకాలు, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు చట్ట విరుద్ధమని ఆరోపించారు. ఈ ప్రాజెక్టులు పెసా, అటవీ హక్కుల చట్టాల నిబంధనలకు విరుద్ధమని పేర్కొన్నారు. ప్రభావిత గ్రామ సభలు, స్థానిక సమాజాలకు ఉన్న హక్కులను ఉద్దేశపూర్వకంగా పక్కనబెట్టారని ఆరోపించారు. సిజిమాలి ప్రాంతంలో జరుగుతున్న పరిణామాలపై స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. పర్యావరణంపై భారీ ప్రభావం చూపే తవ్వకాల ప్రాజెక్టులను చట్టపరమైన రక్షణలను పక్కనబెట్టి బలవంతంగా అమలు చేయడం ఒడిశాకు కొత్త విషయం కాదని అన్నారు. ఇదే పరిస్థితి మళ్లీ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. గిరిజనులపై, ముఖ్యంగా మహిళలపై పోలీసులు అధిక బలప్రయోగం చేశారని జైరాం రమేశ్ ఆరోపించారు. ఇది ఎస్‌సీ/ఎస్‌టీ చట్టం-1989 ఉల్లంఘనకు దారితీస్తోందని అన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా గిరిజన సమాజానికి చెందిన రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు జరగడం విచారకరమని తెలిపారు. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి కూడా ఒడిశాకు చెందినవారేనని, ఆయన స్పందించి వెంటనే స్వతంత్ర దర్యాప్తు ఆదేశించాలని కోరారు.

## ఎన్నికల తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ఆలోచన లేదు



ఏప్రిల్ 29న బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు పెంచుతారన్న ఊహాగానాలను కేంద్రం తోసిపుచ్చింది. పెట్రోల్, డీజిల్ ధరలు పెంచే ప్రణాళికలు ప్రభుత్వానికి లేవని కేంద్ర ప్రభుత్వ వర్గాలు మంగళవారం తెలిపాయి. "పెట్రోల్, డీజిల్ ధరలను పెంచే ప్రతిపాదన ఏదీ లేదు" అని పశ్చిమాసియా పరిణామాలపై ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ అన్నారు. బుధవారం బంగాల్‌లో పోలింగ్ ముగిసిన తర్వాత రిటైల్ ఇంధన ధరలను పెంచుతారా అన్న ప్రశ్నకు ఆమె ఈ మేరకు సమాధానమిచ్చారు. పశ్చిమాసియాలో నెలకొన్న ఘర్షణల కారణంగా గత రెండు నెలల్లో ముడి చమురు ధరలు 50 శాతానికి పైగా పెరిగినప్పటికీ, రిటైల్ పెట్రోల్, డీజిల్ ధరలు రికార్డు స్థాయిలో వరుసగా నాలుగో ఏడాది కూడా స్థిరంగా ఉన్నాయి. ముడిసరుకుల ధరలకు, పెట్రోల్? పంపు ధరలకు మధ్య పెరుగుతున్న వ్యత్యాసం ప్రభుత్వ రంగ ఇంధన రిటైలర్లకు భారీ నష్టాలను మిగిల్చింది. కొన్ని అంచనాల ప్రకారం రోజువారీ నష్టం సుమారు రూ. 2,400 కోట్లుగా ఉంది. అయితే, బుధవారం తమిళనాడు, బంగాల్, అసోం, కేరళ, పుదుచ్చేరిలో రాజకీయంగా ఉత్కంఠభరితమైన అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన తర్వాత ధరలు తక్షణమే పెరుగుతాయన్న ఊహాగానాలు తలెత్తాయి.

## మే రెండో వారంలో భారత్‌కు ఎస్-400 గగనతల వ్యవస్థలు

రష్యా నుంచి నాల్గో విడత అత్యాధునిక ఎస్-400 గగనతల వ్యవస్థలు భారత్‌కు చేరేందుకు సిద్ధమయ్యాయి. మే రెండో వారంలో భారత్‌కు రష్యా వీటిని డెలివరీ చేయనున్నట్లు రక్షణ వర్గాలు తెలిపాయి. గతవారమే రష్యాలో షిప్పింగ్‌కు సిద్ధంగా ఉన్న ఎస్-400 వ్యవస్థలను భారత వాయుసేన ఉన్నతాధికారులు తనిఖీ చేశారని పేర్కొన్నాయి. పాకిస్థాన్ నుంచి వచ్చే ముప్పును నిర్మూలించేందుకు రాజస్థాన్‌లోని సరిహద్దు వెంబడి వీటిని మోహరించనున్నట్లు తెలుస్తోంది. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ నుంచి వచ్చిన ప్రతీ ముప్పును ఈ ఎస్-400లోని క్షిపణులు అత్యంత కచ్చితత్వంతో అడ్డుకున్నాయి. అందుకు గుర్తుగా ఆపరేషన్ సిందూర్ వార్షికోత్సవం రోజునే వీటిని భారత్‌కు డెలివరీ చేసేలా అధికారులు ప్రణాళికలు రచించారు.

**మరో ఐదు ఎస్-400లను కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం**

రష్యాతో కుదిరిన ఒప్పందంలో భాగంగా ఐదో, చివరి విడత ఎస్-400లు నవంబర్‌లో భారత్‌కు చేరనున్నాయి. ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత్ మొత్తం 11 దీర్ఘశ్రేణి ఎస్-400 క్షిపణులను ప్రయోగించి, పాక్ యుద్ధవిమానాలు, గగనతల ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, రవాణా విమానాలతో సహా పలు వైమానిక ముప్పులను నిర్వీర్యం చేసినట్లు సమాచారం. అప్పుడు ఇవి ప్రదర్శించిన సామర్థ్యాన్ని చూసిన తర్వాత మరో ఐదు ఎస్-400లను కొనేందుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది.

పాకిస్థాన్‌పై చేపట్టిన ఆపరేషన్ సిందూర్ వేళ ఎస్-400 అద్భుతంగా పనిచేసింది. ఓ విమానాన్ని ఏకంగా 300 కిలోమీటర్ల అవతల నుంచే ధ్వంసం చేసినట్లు అధికారులు చెప్పారు. వాస్తవానికి ప్రపంచవ్యాప్తంగా గతంలో ఎన్నడూ ఉపరితలంపై నుంచి గగనతల లక్ష్యాన్ని ఛేదించింది లేదు. అంతకు ముందు కూల్చిన లక్ష్యాల్లో 200 కిలోమీటర్ల దూరమే ఇప్పటి వరకు అత్యధికంగా ఉంది. కానీ, ఎస్-400 గగనతల వ్యవస్థలో వాడే నాలుగు రకాల క్షిపణుల్లో 40ఎన్6 రేంజి 400 కిలోమీటర్లు దూరం వెళ్లనుంది. దీనిని ఆపరేషన్ సిందూర్ సమయంలో భారత వాయుసేన పూర్తిస్థాయిలో వినియోగించింది. ఈ వ్యవస్థకు భయపడి పాక్ తమ ఎఫ్-16 ఫైటర్ జెట్లు, చైనా నుంచి కొనుగోలు చేసిన విమానాలను సుదూర ప్రదేశాలకు తరలించిందంటేనే దీని ప్రభావం ఏ మేరకు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ప్రస్తుతం వాయుసేన ఆధ్వర్యంలో పాక్, చైనా సరిహద్దుల్లో 1.5 రెజిమెంట్ల చొప్పున మోహరించారు.

ఇదిలా ఉండగా, ఐదు ఎస్-400 ట్రయంఫ్ రెజిమెంట్ల విషయంలో భారత్ 2018 అక్టోబర్? 5న రష్యాతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ విలువ దాదాపు రూ.40వేల కోట్లు. 'కౌంటరింగ్ అమెరికాస్ అడ్వర్సరీస్ త్రూ శాంక్షన్స్ యాక్ట్' (జూూూూూ) నిబంధనల కింద ఈ ఒప్పందంతో ముందుకు సాగితే అమెరికా ఆంక్షలను ఎదుర్కోవాల్సి వస్తుందని అమెరికా హెచ్చరించినప్పటికీ, భారత్ ఏడేళ్ల క్రితమే ూ-400 క్షిపణుల సేకరణ ఒప్పందంపై సంతకం చేసింది. వాస్తవానికి 2024 తొలి అర్ధభాగంలోనే మొత్తం ఐదు ఆర్డర్లను అందజేయాల్సింది. కానీ, ఇప్పటి వరకు మూడు చేరుకోగా, నాలుగో ఆర్డర్? వచ్చే నెలలో, చివరిది నవంబర్? నాటికి ఇవ్వనున్నారు.

**అనేక రక్షణ ప్రాజెక్టుల్లో సహకారం**

సుదీర్ఘకాలంగా వ్యూహాత్మక భాగస్వాములైన భారత్- రష్యాలు అనేక రక్షణ ప్రాజెక్టుల్లో పరస్పరం సహకారం చేసుకుంటున్నాయి. రష్యాకు చెందిన సుఖోయ్-30 ఎంకేఐ, టీ-90 ట్యాంక్‌లు భారత్‌లోనే లైసెన్స్‌డ్ ఉత్పత్తి చేస్తున్నారు. మాస్కో నుంచే మిగ్-29 ఫైటర్ జెట్లు, కమోవ్ హెలీకాప్టర్లు, ఎయిర్‌క్రాఫ్ట్ క్యారియర్ ఐఎన్ఎస్ విక్రమాదిత్యను భారత్? తీసుకుంది. ఏకే-203 రైఫిల్స్, బ్రహ్మోస్ క్షిపణులను భారత్‌లోనే తయారు చేస్తున్నారు.

## యూట్యూబ్ చూసి యువకుడు ఆవిష్కరణ

విద్యుత్ కోతలు అనేవి గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఎప్పటికీ తీరని సమస్యలు. ముఖ్యంగా ఎడారి, సరిహద్దు ప్రాంతాల్లో ఈ ఇబ్బంది మరింత తీవ్రంగా ఉంటుంది. అందుకే రాజస్థాన్‌కు చెందిన ఓ యువకుడు తన వినూత్న ఆవిష్కరణతో ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించే దిశగా ముందడుగు వేశాడు. చిన్న ఆకారంలో, ఎక్కడైనా అమర్చుకునేందుకు వీలుగా ఉండేలా ఓ 'పోర్టబుల్ విండ్ టర్బైన్'ను రూపొందించాడు. ఇప్పుడు అతడి ఆవిష్కరణ దేశానికే కాకుండా విదేశాల్లోనూ ప్రశంసలు అందుకుంటోంది. బాడ్‌మేర్ జిల్లా సాంఖలీ గ్రామానికి చెందిన డూంగరసింహ్? సోఢా, 2006లో వచ్చిన వరదల సమయంలో విద్యుత్ కోతల వల్ల ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులను దగ్గరగా చూశారు. అందుకే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కనుగొనాలని సంకల్పించారు. దాంతో అతడు ఓ వినూత్న పరికరాన్ని రూపొందించారు. ఈ పోర్టబుల్ విండ్ టర్బైన్‌ను ఇంటి పైకప్పు, బాల్కనీ లేదా ఎక్కడైనా సులభంగా అమర్చుకునేలా తయారు చేశారు. ఒక కిలోవాట్ సామర్థ్యం గల ఈ టర్బైన్, గాలి బాగా వీస్తే రోజుకు 10 నుంచి 20 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేయగలదని ఆయన తెలిపారు. ఈ టర్బైన్ రోజుకు 10 గంటలు పనిచేస్తే నెలకు సుమారు 300 యూనిట్ల వరకు విద్యుత్ ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉంటుందని డూంగరసింహ్? అన్నారు. ఈ పోర్టబుల్ విండ్ టర్బైన్ ధర రూ.50 వేల నుంచి ప్రారంభమవుతుందని ఆయన చెప్పారు. దీంతో సామాన్యులు, రైతులు, గ్రామీణ కుటుంబాలు సైతం దీన్ని సులభంగా కొనుగోలు చేసి వినియోగించుకోవచ్చని అన్నారు. ఒకసారి ఏర్పాటు చేసుకుంటే దాదాపు 20 సంవత్సరాల పాటు విద్యుత్ బిల్లును గణనీయంగా తగ్గించుకోవచ్చని తెలిపారు. డూంగరసింహ్ పెద్దగా చదువుకోకపోయినా, తన సంకల్పంతోనే ఈ విజయాన్ని సాధించారని ఆయన అన్నారు. యూట్యూబ్ వీడియోలు, విశ్వవిద్యాలయాల పరిశోధన పత్రాలు, స్వీయ ప్రయోగాల ద్వారా ఈ సాంకేతికతను అభివృద్ధి చేశారని తెలిపారు. ప్రారంభంలో అల్యూమినియం షీట్లు, పాత ఫ్యాన్ బ్లేడ్‌లతో ఓ నమూనాను రూపొందించారని చెప్పారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభం





**--పిల్లల్లో సృజనాత్మకత, నైపుణ్యాల పెంపుకే గ్రంథాలయ శాఖ ప్రత్యేకత.**

**--గ్రంథాలయ ఉప చైర్మన్ ఎచ్చు రవి.**

**ప్రజాజ్యోతి కూనవరం ఏప్రిల్ 28 :** పోలవరం జిల్లా, రంపచోడవరం నియోజకవర్గంలోని కూనవరం గ్రామంలో పౌర గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో వేసవి విజ్ఞాన తరగతులు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా గ్రంథాలయ శాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన ప్రత్యేక కార్యక్రమంగా నిలుస్తోంది.వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునే విధంగా విద్యార్థులకు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఈ తరగతులు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 28, 2026 నుంచి జూన్ 6, 2026 వరకు కొనసాగనున్న ఈ తరగతుల్లో కథలు, కథనాలు, సైన్స్ అండ్ టెక్నాలజీ, గణితం, జనరల్ నాలెడ్జ్ వంటి అంశాలపై శిక్షణ ఇస్తున్నారు.పిల్లల్లో విజ్ఞానం, నైపుణ్యత, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యంగా గ్రంథాలయ శాఖ ఈ కార్యక్రమాన్ని రూపొందించింది. వేసవి ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు పిల్లలను బయట ఆడనివ్వకుండా గ్రంథాలయ ఆవరణలో నిర్వహించే ఈ తరగతులకు పంపించాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కూనవరం గ్రంథాలయ శాఖ నిర్వాహకులు, గ్రంథాలయ చైర్మన్, మాస్టర్, ఉప చైర్మన్ ఎచ్చు రవి పాల్గొన్నారు. అలాగే కమిటీ సభ్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు దాసరి నరేంద్ర, సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు పాల్గొని పిల్లల భవిష్యత్తుకు విద్య ఎంతో అవసరమని పేర్కొంటూ వారిని ప్రోత్సహించారు.

## దౌర్జన్యం చేసి డబ్బులు వసూలు

**కేసులో ఇద్దరికి మూడేళ్ల జైలు శిక్ష**



**ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తిని బెదిరించి డబ్బులు లాక్కొన్న కేసులో ఇద్దరు నిందితులకు జమ్మలమడుగు కోర్టు మూడేళ్ల జైలు శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.3 వేల జరిమానా విధించింది. సోమవారం జమ్మలమడుగు కోర్టు న్యాయమూర్తి భార్గవి ఈ మేరకు తీర్పు వెలువరించారు. పోలీసుల వివరాల ప్రకారం.. నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం బెలూం గ్రామానికి చెందిన గూడెంచెరువు వెంకటేశ్వర్లు ఏ ఏసన్న ఈ ఏడాది జనవరి 28న రాత్రి జమ్మలమడుగు బస్ స్టాప్ వద్ద తన గ్రామానికి వెళ్లేందుకు వేచి ఉండగా, నిందితులు పొన్నతోట జయరాజు, ఇల్లూరి నాగరాజు ఏ ఉపేంద్ర ఏ పుల్లబొచ్చు మోటార్ సైకిల్‌పై అక్కడికి చేరుకున్నారు. మాయమాటలు చెప్పి మైలవరం బైపాస్ వద్ద ఇటుకల బట్టీ ప్రాంతానికి తీసుకెళ్లి బాధితుడిని కొట్టి, చంపేస్తామని బెదిరించి జేబులో ఉన్న రూ.16 వేల నగదును లాక్కొని పరారైనట్లు తెలిపారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మైలవరం ఎస్ఐ డాక్టర్ సి. శ్యామ్ సుందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా ఒక నిందితుడిని అరెస్ట్ చేయగా, మరొకరిని అనంతరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వీరిద్దరూ పలు కేసుల్లో నిందితులుగా ఉన్నట్లు వెల్లడైంది. ఈ కేసులో సకాలంలో సాక్ష్యాలను కోర్టులో ప్రవేశపెట్టి నిందితులకు శిక్ష పడేలా కృషి చేసిన జమ్మలమడుగు డీఎస్పీ కె. వెంకటేశ్వరరావు, రూరల్ ఇన్‌స్పెక్టర్ సి. భాస్కర్ రెడ్డి, మైలవరం ఎస్ఐ డాక్టర్ సి. శ్యామ్ సుందర్ రెడ్డి మరియు సిబ్బందిని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐపీఎస్ ప్రత్యేకంగా అభినందించారు.

## మైలవరం మండలంలో విషాదం

**ట్రాక్టర్ కిందపడి వృద్ధుడు మృతి**



**ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం కర్మలవారి పల్లె దేవర ఉత్సవాల నుంచి తిరిగి వస్తూ దొమ్మర నంద్యాలకు చెందిన పాలూరు రంగన్న (68) సోమవారం ప్రమాదానికి గురయ్యాడు. ట్రాక్టర్ ఎక్కే సమయంలో అదుపుతప్పి కిందపడగా, గమనించని డ్రైవర్ వాహనాన్ని ముందుకు నడపడంతో ట్రాక్టర్ చక్రాల కిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడిన రంగన్నను స్థానికులు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ కొద్దిసేపటికే మృతి చెందాడు. ఈ ఘటనతో కుటుంబ సభ్యులు, గ్రామస్తులు విషాదంలో మునిగిపోయారు. మృతుడి కుమారుడు గురునాథం ఫిర్యాదు మేరకు మైలవరం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# జిన్నూరు శాఖా గ్రంథాలయంలో





వేసవి శిక్షణ శిబిరం.పోడూరు.

**ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం ఏప్రియల్ 28.** జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి వారి ఉత్తర్వుల మేరకు పోడూరు మండలం జిన్నూరు శాఖా గ్రంథాలయంలో మంగళవారం నుండి జూన్ 6 వ తేదీ వరకు విద్యార్థులకు నిర్వహించే వేసవి శిక్షణ శిబిరంను గ్రంథాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పి సూర్యనారాయణ రాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా జరిగిన ప్రారంభ సభలో అయన మాట్లాడుతూ గ్రంథాలయాలలో విద్యార్థుల భవిష్కతుకు దోహదపడే వివిద అంశాలకు సంబందించిన అనేక పుస్తకాలు ఉంటాయన్నారు. వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.అధ్యక్షత వహించిన గ్రంథాలయం అభివృద్ధి కమిటీ కార్యదర్శి తాళాబత్తుల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రంథాలయంలో పుస్తక పఠనం పట్ల విద్యార్థులు ఆసక్తి పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు విద్యతో పాటు గ్రంథాలయాల సందర్శన అలవర్చుకోవాలన్నారు. గ్రంథాలయాధికారిణి బత్తుల జోగారత్నం శిక్షణ శిబిరం లో నిర్వహించే కార్యక్రమాల వివరాలు తెలిపారు. శిక్షణ శిబిరంలో ప్రతీ రోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు చేపట్టే కార్యక్రమాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడతాయని విద్యార్థులు శిక్షణ శిబిరానికి హాజరై వాటిని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఐడియల్ పబ్లిక్ స్కూల్ అధినేత ఆచంట సుబ్బారావు స్థానిక విద్యార్థులందరు వేసవి సెలవులలో నిర్వహిస్తున్న ఈ శిక్షణ శిబిరంను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్థానిక ఆయుర్వేద ఆసుపత్రి వైద్యురాలు దుర్గామల్లేశ్వరి మాట్లాడుతూ ఆయుర్వేదం మందులు ఆయుస్సును పెంచుతాయన్నారు. పిల్లలలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయన్నారు. విద్యార్థులకు బలాన్ని పెంచే చవన ప్రాస్య లేహ్యం ను అందచేశారు. రిసోర్స్ పర్సన్ కె భారతి మాట్లాడుతూ విద్యార్థులకు పుస్తకాలు ఎక్కువ చదవటం వలన జ్ఞాపక శక్తీ పెరుగుతుందన్నారు. మేధా సంపత్తితో పాటు చురుకుదనం పెరుగుతుందన్నారు. గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు బూడి కృష్ణ సభ్యులు వల్లూరి నాగవరప్రసాద్ చింతపల్లి శ్రీనివాసరావు వాలంటీర్లు తాళాబత్తుల వీరభద్ర కుమారి బండారు వెంకటరమణ బీడీసీ కె రామం సిబ్బంది ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మేడే జయప్రదం చేయండి: సి ఐ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగేంద్ర కుమార్



**గుంతకల్లు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** ఎనిమిది గంటల పని విధానాన్ని కాపాడుకుందాం. నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేసే వరకు పోరాడుదామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర కుమార్ పిలుపు నిచ్చారు. మంగళవారం స్థానిక సిఐటియు కార్యాల యంలో సిఐటియు అను బంధ ప్రజా సంఘాల నాయ కులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నాగేంద్ర కుమార్ పాల్గొన్ని మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి మేడేని జయప్రదం చేయండి. మోడీ అవలంబి స్తున్న కార్మిక వ్యతిరేక విధా నాలని వ్యతిరేకిస్తూ యావత్ కార్మిక వర్గం అంతా ప్రశ్నించం డి. మే డే ని పేరును తీసేయా లని కుట్ర పండుతూ విశ్వకర్మ అనే పేరును వెలుగులోకి తీసుకువచ్చి మేడే అనేది లేకుండా చేయాలని మోడీ ప్రభుత్వం చేస్తుంది. దీని యావత్ కార్మిక వర్గం వ్యతిరేకి స్తూ పోరాటాలు చేస్తారు. 29 చట్టాలను నాలుగు లేబర్ కోడలుగా చేసి కార్మికులను రోడ్డుపాలు చేసింది. ఎనిమిది గంటల పని విధానాన్ని ఎంతో మంది ప్రాణాలు అర్పించి జైలుకు పోయి సాధించుకున్న పని విధానాన్ని, రద్దు చేస్తూ 12 గంటలు విధానాన్ని తీసు కొస్తూ కార్మికులను మనుగడ కే పెద్ద ప్రమాదంగా అయింది. అంగన్వాడి, ఆశ, ఆర్పి, మున్సిపాలిటీ ఇలాంటి స్కీమ్ వర్కర్లకు కనీస వేతనాలు లేవు గ్రాటివిటీ లేదు 8 గంటల పని విధానం అమలు కావడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని , ఆటో హమాలి భవనిర్మాణ తోపుడుబండ్లకు సమగ్రమైన చట్టం ఏర్పాటు చేసి సంక్షేమ బోర్డు నిర్మించి నిధులు కేటాయించాలని, రైల్వేలో పని చేస్తున్న కాంటాక్ట్ కార్మికులు కనీస వేతనాలు పిఎఫ్ పిఎస్ఎస్ సౌకర్యాలు కల్పించాలని వీటి అన్నిటిని మేడే స్ఫూర్తితో పెద్ద ఎత్తున కార్మిక వర్గం మే డే రోజు ర్యాలీలో పాల్గొని ప్రభుత్వాల కళ్ళు తెరిచే విధంగా ర్యాలీ చేపట్టాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సిఐటియు పట్టణ ప్రధాన కార్యదర్శి సాకే నాగరాజ్, మున్సిపాలిటీ యూనియన్ నరసయ్య,ఎంఎ భాషా,అంగన్వాడీ యూని యన్ రేష్మ, ఆశ యూనియన్ ప్రమీల, భాగ్య, ఆటో యూని యన్ శివ,గోపాల్ హమాలీలు రాము, లక్ష్మీనారాయణ, తదితరులు సంఘాలు పాల్గొన్నారు.

## కాంట్రాక్ట్ కార్మికుల ఏరియల్ సాధనలో ధికారులయూనియన్ల సమిష్టి కృషి అభినందనీయం

**లోయర్ సీలేరు మోతుగూడెంలో ఏపీ జెన్కో అధికారులకు ఘన సన్మానం.. 125 మంది కార్మికులతో కృతజ్ఞత భోజన విందు**



**మోతుగూడెం, ఏప్రిల్ 28: ప్రజా జ్యోతి** లోయర్ సీలేరు మోతుగూడెం ఏపీ జెన్కో పరిధిలో కాంట్రాక్ట్ కార్మికులకు ఏరియల్ మంజూరు కావడంతో ఆనందోత్సాహాల నడుమ సుమారు 125 మంది కార్మికులు కలిసి ఏపీ జెన్కో అధికారులకు, యూనియన్ నాయకులకు,ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతాభివందనాలతో ప్రత్యేక భోజన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికుల తరఫున అధికారులకు, యూనియన్ నాయకులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కాంట్రాక్ట్ కార్మికులకు మ్యాన్‌పవర్ సమస్య పరిష్కారం కావడంలోనూ, ఏరియల్ రావడంలోనూ ఏపీ జెన్కో అధికారులు, యూనియన్ నాయకులు సమిష్టిగా కృషి చేయడం వల్లే ఈ లబ్ధి చేకూరిందని కార్మికులు పేర్కొన్నారు. వారి సేవలను గుర్తిస్తూ కృతజ్ఞతాభివందనంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ జెన్కో చీఫ్ ఇంజనీర్ కె.వి. రాజారావు మాట్లాడుతూ కార్మికులు ఐక్యతతో కలిసి పని చేస్తే ఇలాంటి మరెన్నో సమస్యలను పరిష్కరించుకోవచ్చని అన్నారు. సంస్థ అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డీఈ బాలకృష్ణ, డీఈటీ వరప్రసాద్, ఎస్ఏఓ వరప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాలసుబ్రమణ్యం, యూనియన్ నాయకులు వేమగిరి కిరణ్, రత్నాకర్, రామారావు, దుర్గాప్రసాద్, మాడివి రాజు, బి.వి. రమణ, ప్రజాప్రతినిధులు ఎంపీటీసీ వేగి నాగేశ్వరరావు, శివరామకృష్ణతో పాటు పెద్ద సంఖ్యలో కాంట్రాక్ట్ కార్మికులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో సాగి కార్మికుల ఐక్యతకు నిదర్శనంగా నిలిచింది.

## ఇల్లు కూలి కష్టాల్లో ఉన్న కుటుంబానికి జైకే ట్రస్ట్ సహాయం

**--ఇంటి నిర్మాణానికి పైపులు, రేకులు అందజేసి ఆదుకున్న నాయకుడు జమాల్ ఖాన్.**




**ప్రజాజ్యోతి కూనవరం ఏప్రిల్ 28 :** పోలవరం జిల్లా చింతూరు డివిజన్ కూనవరం మండలం కాచవరం గ్రామపంచాయతీ పరిధిలోని కాచవరం గ్రామంలో సూదిపక వెంకన్న ఇంటి కూలిపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. విషయం తెలుసుకున్న జైకే ట్రస్ట్ చైర్మన్, చింతూరు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు జమాల్ ఖాన్ వెంటనే స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇంటి నిర్మాణానికి అవసరమైన పైపులు, రేకులు అందజేసి ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. ఈ సందర్భంగా "పేదలకు ఏ కష్టం వచ్చినా నేనున్నాను" అంటూ జమాల్ ఖాన్ భరోసా కల్పించారు. ఆయన సహాయంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు గడేసుల ప్రేమ్ చంద్, నాయకులు కొక్కిరేణి ఆదినారాయణ, ఎస్టీ సెల్ అధ్యక్షులు కరక సర్వేశ్వరరావు, మార్కెట్ కమిటీ సభ్యులు సల్మాన్ రాజు, జైకే ట్రస్ట్ సభ్యులు అజీజ్ బాబు తదితరులు పాల్గొన్నారు.జమాల్ ఖాన్ సేవాభావం అభినందనీయం అని స్థానికులు పేర్కొంటూ, ఆయన ఆయురారోగ్యాలతో దీర్ఘాయుష్షుతో ఉండాలని ఆకాంక్షించారు.

# వైభవంగా ఆవుల పబ్బము

**గంగజాతర మహోత్సవాలు**



**ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ మైలవరం** మైలవరం మండలం చిన్న వెంతుర్ల గ్రామంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించే ఆవుల పబ్బము (లేక) గంగజాతర మహోత్సవాలు మే నెల 25వ తేదీ నుండి 27వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా నిర్ణయించి ఈ వేడుకలను నిర్వహిస్తున్నారు. శ్రీ జకావతలి నుండి అవతరించిన ఆది శక్తి పరాశక్తి జగజ్జనని గంగా భవాని అమ్మవారి జాతర సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందాలని నిర్వాహకులు కోరారు. 25వ తేదీ సోమవారం ఉదయం గ్రామ దేవతలకు పూజలతో కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం రథం ముగ్గు వేయడం, సాయంత్రం ఒంటి కొమ్ము పొల్లెపు గ్రామ ప్రవేశం, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. రాత్రి పెద్దిరాజు కథ, బోనం సమర్పణ కార్యక్రమాలు జరుగుతాయి. 26వ తేదీ మంగళవారం సిద్ధి భుక్తి యాగం, పుట్ట బంగారు తెచ్చుట, పొంగుపాలు యాగం, శమీ వృక్ష యాగం, ఊల్లేవుల పొట్లాట, రాత్రి గంగా కొటమరాజు కథ కార్యక్రమాలు ఉంటాయి. 27వ తేదీ బుధవారం పాలేటి యాగం, గ్రామ సోనాలు తీయుట, మద్దిమాను యాగం, బీరాయుని కథ, ఆవులు సంబరము ముట్టుట, వీవెన బండారు ఇచ్చుటతో జాతర ముగియనుంది. ఈ మహోత్సవాలకు ప్రొద్దుటూరు రాను గోవిందు బృందం కథా కార్యక్రమాలు నిర్వహించనుండగా, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు భక్తులను సాదరంగా ఆహ్వానించారు. అలాగే 28 వ తేది రోజున చిన్న వెంతుర్ల నుండి గ్రామ పెద్దల సమక్షంలో గ్రామ సంక్షేమం కొరకు వద్దిరాల గ్రామంలో ఒంటి కొమ్ము ఆవును ఇంటి ఇంటికి ఊరేగించడం జరిగింది.

## ఏ ప్రమాదమైనా.....క్షణాల్లో సేవలు చేసాము.

**ప్రాజెక్ట్ సీఈఓ జన్మే జయ మహా పాత్ర.**



**ముత్తుకూరు, ఏప్రిల్ 28( ప్రజా జ్యోతి)** ఏ ప్రమాదమైన క్షణాల్లో సంఘటన స్థలం చేరుకొని సామాజిక సేవా కార్యక్రమాలు చేశామని చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ జన్మే జయ మహా పాత్ర అన్నారు. ప్రాజెక్టులో ఈనెల 14వ తేదీన ప్రారంభమైన జాతీయ అగ్నిమాపక సేవా పక్షోత్సవాలు మంగళవారం విజయవంతంగా ముగిసినవి. చివరి రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై సంవత్సర కాలం పాటు చేపట్టిన సేవా కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో తెలియజేశారు. అగ్ని ప్రమాదాలు, గర్భవతులు హాస్పిటల్స్ కు చేర్చడం, గ్యాస్ ప్రమాదాలు, రోడ్డు ప్రమాదాలు, పూరి గుడిసెలు అగ్ని ప్రమాదానికి లోనైనప్పుడు పశువుల తో పాటు ఆస్తులను కాపాడడం లాంటి సేవలను ఆయన సమగ్రంగా ముగింపు కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# విజేతలకు భారీ నగదు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్

**తేది. 28/04/2026.**

**ప్రజాజ్యోతి రిపోర్టర్ :-** యం. నరేష్. పాతపట్నం ఉత్తరాంధ్రుల ఆరాధ్య దైవం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారి 51వ వార్షికోత్సవ వేడుకలలో పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నంలో క్రీడా ఉత్సాహం: కబడ్డీ, సంగిడి పోటీల విజేతలకు భారీ నగదు బహుమతులు. ఉత్తరాంధ్ర ఇలవేల్పు సన్నిధిలో వైభవంగా 51వ వార్షికోత్సవం క్రీడాకారులను అభినందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ గ్రామీణ క్రీడలకు పెద్దపీట: పాతపట్నం అమ్మవారి వార్షికోత్సవాల్లో వెల్లివిరిసిన క్రీడా స్ఫూర్తి. నీలమణి దుర్గమ్మ సన్నిధిలో అట్టహాసంగా ముగిసిన కబడ్డీ, సంగిడి మరియు ఉలవ బస్తాల పోటీలు. పాతపట్నం నియోజకవర్గ కేంద్రంలో వెలసిన ఉత్కలాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గ అమ్మవారి 51వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా ముగిశాయి. ఈ సందర్భంగా శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీలు భక్తులను, క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి. అమ్మవారి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన ఉమ్మడి శ్రీకాకుళం



జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు, గ్రామీణ సంప్రదాయ క్రీడలైన సంగిడి మరియు ఉలవ బస్తాల పోటీలలో యువత పెద్ద ఎత్తున పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. ఫ్లడ్ లైట్ల వెలుతురులో సాగిన కబడ్డీ పోటీలు క్రీడాకారుల మధ్య హోరాహోరీగా సాగాయి.పోటీల ముగింపు అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పాల్గొని కబడ్డీ విజేతలకు ప్రథమ బహుమతి 30,000/-, ద్వితీయ బహుమతి 25,000/-, తృతీయ బహుమతి 20,000/-, చతుర్ద బహుమతి 15,000/- అలాగే సంగిడి మరియు ఉలవ బస్తాల పోటీలలో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి 10,000/-, ద్వితీయ బహుమతి 8,000/- బహుమతులు మరియు



ఆకర్షణీయమైన షీల్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, భక్తితో పాటు క్రీడలను ప్రోత్సహించడం సంతోషంగా ఉందన్నారు. అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. గ్రామీణ క్రీడల ద్వారా యువతలో క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎన్డీఏ కూటమి నాయుకులు,ఆలయ కమిటీ చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు, కార్యనిర్వ హణాధికారి టి. వాసుదేవరావు, ధర్మకర్తల మండలి సభ్యులు మరియు భారీ సంఖ్యలో భక్తులు , యువత పాల్గొన్నారు.

## చైనా చేతిలో చిత్తుగా ఓడి.. ఊబర్ కప్‌లో ముగిసిన భారత్ కథ



**హార్సెన్స్ (డెన్మార్క్):** ఊబర్ కప్‌లో భారత కథ ముగిసింది. గ్రూప్-ఏలో ఆడిన మూడు మ్యాచ్‌లకు గాను రెండింట్లో ఓడిన భారత్.. ఈ టోర్నీ నుంచి గ్రూప్ దశ లోనే వైదొలిగింది. గ్రూప్ స్టేజ్‌లో చైనాతో జరిగిన ఆఖరి పోరులో భారత మహిళా షట్లర్లు 0-5తో దారుణంగా ఓడారు. మహిళల సింగిల్స్‌లో పీవీ సింధు మినహా మిగిలిన షట్లర్లలో ఎవరూ చైనా క్రీడాకారిణుల జోరు ముందు తేలిపోయారు. ఈ టోర్నీలో 16 సార్లు విజేత అయిన చైనా చేతిలో ఓడిపోవడం భారత్‌కు ఇది వరుసగా మూడోసారి. సింగిల్స్ విభాగాల్లో పీవీ సింధు.. 16-21, 21-19, 19-21తో ప్రపంచ రెండో నంబర్ షట్లర్ వాంగ్ జియి చేతిలో పోరాడి ఓడింది. దేవికా.. 21-19, 17-21, 10-27తో జు వెన్ జింగ్ జోరుకు చిత్తవగా ప్రపంచ నాలుగో ర్యాంకర్ చెన్ యుఫీ 22-20, 21-13తో ఇషారాణిని మట్టికరిపించింది. డబుల్స్‌లో ప్రియా-శృతి ద్వయం.. 11-21, 8-21తో వరల్డ్ నంబర్ వన్ జోడీ లియు షెంగ్ షు, టాన్ నింగ్‌కు కనీస పోటీని వ్వలేకపోయారు. రెండో డబుల్స్‌లో తనీషా-కవిప్రియ జోడీ.. 10-21, 21-12, 19-21తో లువో జు మిన్-జాంగ్ షు జియాన్‌ను చేతిలో ఖంగుతింది. గ్రూప్-ఏలో చైనా, ఆతిత్య డెన్మార్క్ టాప్-2లో నిలిచి క్వార్టర్స్‌కు దూసుకెళ్లగా భారత్, ఉక్రెయిన్ నిష్క్రమించాయి.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కల్పించాలి

**సుప్రీం కోర్టు తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.**

**ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ఎమ్మిగనూరు అర్బన్ ప్రతినిధి)** క్రైస్తవ మతంలోకి మారిన దళితులకు ఎస్సి హోదా చెల్లదని, రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉన్నదని, ఎస్సీలకు మాత్రమే మతం మారే మత స్వేచ్ఛ లేనప్పుడు రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 14,15,25 లు ఎందుకున్నాయో అర్థం కావడం లేదని ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ (ఏ.ఐ.సి.సి) రాష్ట్ర కార్యదర్శి డా.మల్లెల ఆల్ ఫ్రెడ్ రాజు, డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదెన్న లు ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఎమ్మిగనూరు పట్టణంలోని హోసన్న మందిరం నందు నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ (యన్.సి.సి) జిల్లా కార్యదర్శి కదిరికోట వెస్లీ సునీల్, యూత్ ఫెలోషిప్ కో-ఆర్డినేటర్ యస్. ఉదయ్ కుమార్ ల ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ సక్సెస్ మీట్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పాస్టర్లు, దళిత,ప్రజా సంఘాల ప్రతినిధులు, దళిత క్రైస్తవ యువకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఈ తీర్పు దళితులను, కులపరమైన వేధింపులు, అత్యాచార హత్యలు చేసే అగ్రకుల దుర హంకారులకు అడ్డు అదుపు లేని అధికారాన్ని కల్పించడమే అవుతుందని మండిపడ్డారు.దళిత, గిరిజనులకు, ముస్లిం, క్రైస్తవ మైనార్టీలకు రక్షణ కల్పించాల్సిన న్యాయస్థానాలే ఇటువంటి అప్రజాస్వామిక రాజ్యాంగ వ్యతిరేక తీర్పులిస్తే వాళ్లకు రక్షణ ఎవరు అని ప్రశ్నించారు. మతం మారిన అగ్రకులాలకు ఈ.డబ్ల్యూ.ఎస్ ద్వారా విద్యా, ఉద్యోగ రంగాలలో 10 శాతం రిజర్వేషన్లు ఇస్తున్నప్పుడు మతం మారిన దళితులకు మాత్రం 15 శాతం రిజర్వేషన్లు వర్తించవా ఇది అగ్రకులాలకు, అణగారిన కులాలకు మధ్య చూపుతున్న వివక్షతగా భావిస్తున్నామన్నారు. గత 70 ఏళ్ల నుండి కేంద్ర ప్రభుత్వాలు నియమించిన




బి.సి.కమిషన్, మండలి కమిషన్, మైనార్టీ కమిషన్, రంగనాథ్ మిశ్రా కమిషన్ ల నివేదికల ఆధారంగా దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కల్పించాలన్నారు. నూతనంగా నియమించబడిన మాజీ సి.జె.ఐ కె.జి.బాలకృష్ణన్ కమిషన్ నివేదికను వేగవంతంగా పూర్తి చేయించి బహిర్గత పరిచి సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి దళిత క్రైస్తవులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రాజకీయాలకతీతంగా దళిత క్రైస్తవులు హక్కుల కోసం రోడ్డుకెక్కి గర్జించే సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు రెవ.డా" జయరాజు బండెల, యాకోబు, దాసన్న ,జాన్ సామేల్, పేమర యోహాను, ఆనందరాజు, దానియేల్, ఆషేర్ భూషణం, సేతు నాయక్, సుదర్శనం, ప్రవీణ్ కుమార్ మరియు దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు, ఉపాధ్యాయులు ఆరెకంటి భాస్కర్, పూలే అంబేద్కర్ ఐడియాలజీ కన్వీనర్ ఏసీ దేవదానం, ఉపాధ్యాయులు కె.రాజశేఖర్, దళిత క్రైస్తవ యువకులు యన్. తిలక్ రావు, సుందర్ సిన్హా, మద్రి ఏసెపు, కదిరికోట పీటర్,ఆర్.సి.యం చర్చి ప్రవీణ్, కొమ్మినేని ప్రేమ్ కుమార్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత నేత కొప్పాల రఘుపై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే వెనుక తీసుకోవాలి.. ఛానల్ 9 జయరాజు తన కొడుకు గొళ్ళ పృథ్వీరాజు

**ప్లకార్డులతో దళిత నేతకు మహిళా సంఘాలు మద్దతు**

**నంద్యాల ఎప్రిల్ = 28 ప్రజాజ్యోతి** తప్పుడు వార్త కథనాలు కట్టు కథలతో ఎదిగే దళిత నాయకుడిపై అసత్యపు ప్రచారం చేసిన గొళ్ళ జయరాజు బహిరంగ క్షమాపణ చెప్పాలి! ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ పరిరక్షణ కమిటీ నెల్లూరు నగర అధ్యక్షురాలు సిహెచ్ నాగమణి, కార్యదర్శి రాజేశ్వరి మరియు మైనార్టీ మహిళా నాయకురాలు ఎస్.కె. బి,బి జాన్, బీసీ మహిళా నాయకురాలు పద్మమ్మ నాయకత్వంలో ఈరోజు నెల్లూరు నగర వి ఆర్ సి సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహం వద్ద పత్రిక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ యొక్క పత్రిక మీడియా సమావేశ ముఖ్య ఉద్దేశం దళిత నేత, నిస్వార్ధపరుడు, ప్రజా సమస్యలపై నిరంతరం న్యాయమైన పోరాటం చేస్తున్న జిల్లా విజిలెన్స్ , మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు కొప్పాల రఘు గారిపై వేదయపాలెం పోలీస్ స్టేషన్ నందు తేదీ 19.04.2026న సాయంత్రం 6 గంటలకు పొదలకూరు రోడ్డు, జడ్పీ హైస్కూల్ నందు నీ కొడుకు గొళ్ళ పృథ్వీరాజు ద్వారా అబద్దపు కట్టు కధ అల్లించి బైక్ ను అడ్డగించి కాళ్లతో చేతులతో కొట్టినట్లు తప్పుడు కేసు పెట్టి ఇద్దరు అధికారుల వద్ద నుంచి 10 లక్షలు ఇప్పించలేదన్న దురుబుద్ధితో ని సొంత ఛానల్ లోనే ఒక నిజాయితీ గల నాయకుడిపై అసత్యపు ప్రచారాలు చేస్తున్న గొళ్ళ జయరాజు నీ తీరు మార్చుకోవాలని, మహిళా సంఘాల నేతలు హెచ్చరించారు. ఈ సందర్భంగా సిహెచ్ నాగమణి మాట్లాడుతూ దళిత నేత కొప్పాల రఘుపై పేర్కొన్న తప్పుడు పిర్యాదుని పరిశీలిస్తే నగరంలోని, వనంతోపు సెంటర్ నందు కొత్తగా ఏర్పాటు చేసిన లిటిల్ హాట్ కేఫ్ నందు సిసి టీవీ కెమెరాలు ఆధారంగా సంఘటన జరిగిందన్న అదే రోజు ఆదివారం అదే తేదీ.19.04.2026న మధ్యాహ్నం 3 గంటల 36 నిమిషాల నుంచి సాయంత్రం 6:00 గంటల 21 నిమిషాల వరకు కేఫ్ లో తన బంధువులతో ఉన్నాడని, తను నిన్న సోమవారం జిల్లా ఎస్పీ గారికి ఇచ్చిన ఫిర్యాదు అనంతరం కొప్పాల రఘు మీడియాకు తెలియపరిచిన సీసీ కెమెరాలు ఆధారాలతో ప్రజలందరికీ అర్థమవుతుంది. ప్రస్తుతం ఉన్న టెక్నాలజీ ఉపయోగించిన ఆరోజు కొప్పాల రఘు ఎక్కడెక్కడ తిరిగి ఉన్నాడు అనే దానికి కూడా తన ఫోన్ నెంబరు పరిశీలిస్తే గూగుల్ మ్యాప్ తేల్చేస్తుందని తెలిపారు. కొప్పాల రఘుపై పెట్టిన తప్పుడు కేసు అని ప్రజలకు అర్థమవుతుంది. ఎక్కడ మీ



అబ్బ కొడుకుల బాగోతం అంత బయటపడుతుందని రోజుకు ఒక తప్పుడు కథనాలను నీ యూట్యూబ్ ఛానల్ ప్రదర్శించడం తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. అంతేకాదు జిల్లాలో నిత్యం ప్రజల పట్ల వారి సమస్యలపై స్పందిస్తూ స్పందిస్తున్న దళిత నేత కొప్పాల రఘు ఎదుగుదలను నువ్వు జీర్ణించుకోలేకపోతున్నావని నువ్వు పెట్టిన వీడియోలే దానికి ప్రత్యక్ష సాక్ష్యంగా ఉందని అన్నారు. ఒక యూట్యూబ్ ఛానల్ ముసుగులో దళిత నాయకుల పై తన చేస్తున్న అసత్య ప్రసారంపై మహిళా సంఘాల నేతలుగా తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇకపై కొప్పాల రఘు అన్న పై నేటి నుంచి ఏ చిన్న గీత పడిన అది మీది మీ అనుచరులేదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. ఛానల్ 9 జయరాజు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పి, నీ యూట్యూబ్ లో ప్రచారం చేస్తున్న వీడియోలన్నీ డిలీట్ చేయాలి. వేదయపాలెం పోలీస్ స్టేషన్లో మీరు పెట్టిన తప్పుడు కేసును వెంటనే వెనక్కి తీసుకోవాలి. లేదంటే మహిళ మణుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. ప్రజల పక్షాన నిలబడి న్యాయం పోరాటం చేసే కొప్పాల రఘు లాంటి వారికి ఎప్పుడూ మా సపోర్టు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యామల, ఉమా, వి.పద్మ రెడ్డి, ఎస్.కె. షబానా, ఉమామహేశ్వరి, సయ్యద్ షకిల, భాగ్యలక్ష్మి, వసంతమ్మ, ప్రియాంక, విజయలక్ష్మి, సుబ్బమ్మ, గౌరీ, దొరసానమ్మ, అల్లి పద్మ, వెంకటేశ్వర్లు, కామేశ్వరమ్మ, లచ్చమ్మ, ఉమా హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలకు వేసవి సెలవులు సెలవుల్లో పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలి

**భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆళ్లగడ్డ మండల కమిటీ**




**నంద్యాల( ఆళ్లగడ్డ)ప్రజాజ్యోతి ఎప్రిల్ = 28** ఆళ్లగడ్డ :- వేసవికాలంలో పాఠశాలలకు సెలవులు రావడంతో పిల్లల పట్ల తల్లిదండ్రులు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఎంత పనిలో ఉన్నా సరే పిల్లలపై ఓ కన్నేసి ఉండాలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ పేర్కొన్నారు. పిల్లల పట్ల అప్రమత్తంగా లేకుంటే ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. పిల్లలను బావుల్లో, చెరువుల్లో ఈత కొట్టేందుకు వెళ్ళనివ్వద్దు. అవసరమైతే మీరే స్వయంగా వారికి తోడుగా వెళ్ళి ఈత నేర్పించడం చెయ్యలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కమిటీ విన్నపం మోటార్ సైకిల్ నడపమని వారి చేతికి తాళాలు ఇవ్వకండి. ఎక్కవ సేపు మొబైల్ ఫోన్లు, ట్యాబ్లు వారి చేతికి ఇవ్వకూడదు. స్నేహితులతో కలిసి దూరప్రాంతాలకు పంపకుండా మన ఇంట్లో పెద్దలతో వారు ఎక్కువ సమయం గడిపేలా చూడండి. వీలైనంత వరకు పిల్లలను ఇంట్లోనే ఉంచుకుని మన సంస్కృతి, సంప్రదాయాలను, పద్దతులను నేర్పించాలని ఎస్ఎఫ్ఐ ఆళ్లగడ్డ మండల్ కార్యదర్శి లతీఫ్ తెలిపారు. మధ్యాహ్న సమయంలో ఆరుబయట ఆడుకోవడానికి వెళ్ళకుండా చూసుకోవాలి. వేసవిలో ఎండ వేడితో అనేక రకాల సమస్యలు వస్తాయి. అధిక ఎండతో పిల్లలలో డీహైడ్రేషన్, హీట్ స్ట్రోక్ వచ్చే అవకాశం ఉంది. ఈ సమయంలో తల్లిదండ్రులు తమ పిల్లల ఆరోగ్యం, ఆహారంపై చాలా శ్రద్ధ వహించి వేసవిలో పిల్లల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన తెలిపారు.

## పాలకొల్లు శాఖా గ్రంధాలయంలో

**విజ్ఞాన తరగతులు ప్రారంభం**



**పాలకొల్లు, ప్రజాజ్యోతి ప్రతినిధి కొట్టి రామం.ఏప్రియల్ 28 :** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి ఆదేశాల మేరకు స్థానిక మారుతి థియేటర్ సమీపంలో ఉన్న పాలకొల్లు శాఖాగ్రంథాలయంలో విద్యార్థులకు వివిధ అంశాలపై నిర్వహించనున్న వేసవి విజ్ఞాన తరగతులను మంగళవారం గ్రంథాలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి వర్ధనపు శాంతకుమారి మాట్లాడుతూ నేటి నుండి ప్రారంభమైన ఈ తరగతులు జూన్ 6వ తేదీ వరకు జరుగుతాయన్నారు. పాఠశాల విద్యార్థులకు వివిధ అంశాలపై ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. విద్యార్థుల్లో దాగియున్న సృజనాత్మకతను, నైపుణ్యాలను గుర్తించేందుకు శిక్షణ తరగతులు దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్, యోగ, దేశభక్తి గేయాలు, జాతీయ గీతాలు, ఆటల పోటీలు, ప్రముఖ రచయితల పరిచయాలు తదితరు అంశాల్లో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ప్రోత్సాహించాలన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి కె వి వి సత్యనారాయణ, పి ఆర్ ఓ ఎంఎన్ వి సాంబశివరావు, కమిటీ సభ్యులు చందాని లక్ష్మీనారాయణ, వేదాంతం వెంకట్రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జీవన ఎరువులు పై రైతులకు శిక్షణ




**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 28** చెన్నూరు మండలం ఉప్పరపల్లి గ్రామం లో జిల్లా వనరుల కేంద్రం కడప ఏవో ఖ. స్వాతి గారు మాట్లాడుతూ పచ్చిరొట్ట ఎరువులు మరియు యూరియా డిఏపి జీవన ఎరువులు వాడకంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా రైతులకు పచ్చిరొట్ట ఎరువుల యొక్క ప్రాముఖ్యత వాటి వినియోగంతో వచ్చే లాభాలు మరియు పిఎండిఎస్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ మరియు వేస్ట్ బయోడికంపోజర్ వల్ల చేకూర్చే ప్రయోజనాలు రైతులకు కులంకషంగా వివరించడం జరిగినది ఇందులో పి.యం.డి.ఎస్ వేయడం వల్ల 30 రకాల విత్తనాలతో పొలంలో వేరువ్యవస్థ రకరకాల స్థాయికి చేరుకోవడం వల్ల భూమి గుల్లబారి సహజంగా సూక్ష్మ సూక్ష్మజీవుల క్రియకు తోడ్పడుతుంది. మరియు అధిక యూరియాని వాడకాన్ని తగ్గించి అజోల్ల,అజోస్పైర్లం వంటి జీవన ఎరువులను వాడవల్సిందిగా రైతులకు సూచించడం జరిగినది పిఎస్బి, ఫాస్ఫరస్ సాలివిలైజింగ్ బ్యాక్టీరియా మరియు బ్యాక్టీరియా వినియోగించడం వల్ల అధిక యూరియాను వినియోగించే సమస్య నుండి మరియు ఎక్కువగా ఖర్చు పెట్టే సమస్య నుండి రైతులు ప్రయోజనం పొందవచ్చును. ఈ కార్యక్రమంలో కమలి, విఏఏ, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది,రైతులుపాల్గొనడంజరిగింది

## విందుకు హజరైన కాటసాని

**ఒబులరెడ్డి**



**బనగానపల్లె ఎప్రిల్ = 28 ప్రజాజ్యోతి** బనగానపల్లె నియోజకవర్గంఅవుకు మండలం కొండమనాయిని పల్లె గ్రామానికి చెందిన కోనేటి కొండన్న విందు ఆహ్వానం మేరకు హాజరైన వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కాటసాని ఓబుల్ రెడ్డి ఈకారిక్రమంలో కునుకుంట్ల రామన్న,నడిపి సుబ్బారాయుడు,అంజనప్ప తదితరులు పాల్గోన్నారు

# ఉపాధి లేక కూలీల ఆకలి కేకలు

## పీడీకి వినతిపత్రం అందజేసిన వ్యవసాయ కార్మిక, రైతు సంఘం నాయకులు



**బనగానపల్లె (కొలిమిగుండ్ల) ప్రజాజ్యోతి = 28** కొలిమిగుండ్ల మండలంలోని చింతలాయపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పనులు అటకెక్కడంతో కూలీల పరిస్థితి దయనీయంగా మారింది. చింతలాయపల్లి, మదనంతపురం, ఎస్.చెన్నంపల్లి, రాఘవరాజుపల్లి గ్రామాల్లో సుమారు 400 మందికి పైగా కూలీలు పనులు లేక ఆకలితో అలమటిస్తున్నారు. ఈ సమస్యపై స్పందించిన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి. సోమన్న, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు మంగళవారం జిల్లా పీడీ సూర్యనారాయణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, వేసవి కాలం సగభాగం గడిచినా కొలిమిగుండ్ల మండలంలో ఉపాధి పనులు ప్రారంభించకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. గత రెండు నెలలుగా 'రేపు-మాపు' అంటూ అధికారులు కాలయాపన చేస్తున్నారే తప్ప, క్షేత్రస్థాయిలో పనులు మొదలుపెట్టిన దాఖలాలు లేవన్నారు. మే నెల ముగిస్తే వర్షాలు ప్రారంభమై వ్యవసాయ పనులు మొదలవుతాయని, అప్పుడు ఉపాధి పనులు నిలిచిపోతాయని కూలీలు ఆవేదన చెందుతున్నట్లు పేర్కొన్నారు. చట్ట ప్రకారం ప్రతి కార్డుదారునికి 125 రోజుల పని దినాలు కల్పించాల్సి ఉండగా, అధికారుల ఉదాసీనత వల్ల కూలీల కుటుంబాలు ఆర్థిక ఇబ్బం దుల్లో కూరుకుపోతున్నాయని వారు విమర్శించారు. మహిళా కూలీలు ఇతర పనులు లేక ఇళ్ల వద్దనే ఖాళీగా ఉంటున్నారని, తక్షణమే ఈ నాలుగు గ్రామాల్లో ఉపాధి పనులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పీడీకి అందజేసిన వినతి పత్రంలో, వారం రోజుల్లోగా పనులు ప్రారంభించని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు ఈ సందర్భంగా హెచ్చరించారు.

# సిబిఐటి కళాశాల విద్యార్థినులు చాగలమర్రిలో హెల్త్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ నిర్వహించారు







**చాగలమర్రి , ఏప్రిల్ 28( ప్రజాజ్యోతి న్యూస్ ) ;** నంద్యాల జిల్లా చాగలమర్రి పట్టణములో సిబిఐటి కళాశాల విద్యార్థినులు కమ్యూనిటీ సర్వీస్ ప్రాజెక్ట్ లో భాగంగా ప్రతీ షాపు , ,ప్రతి ఇంటికి వెళ్ళి హెల్త్ అండ్ అవేర్నెస్ ప్రోగ్రామ్ కండక్ట్ చేస్తూ ఉన్నారు.అందులో భాగంగా డిపార్ట్మెంట్ ఆఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రెండవ సంవత్సరం చదువుతున్న విద్యార్థినిలు వైష్ణవి , దీపిక మాట్లాడుతూ ఎండ తీవ్రత గురించి వర్ణిస్తూ ఆరోగ్యంగా ఉండాలని సూచించారు.అదే విధంగా ఇంటి నుంచి బయటికి వచ్చేటప్పుడు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో గొడుగు తప్పనిసరిగా పట్టుకొని , నీళ్ళ బాటిల్ తమ వెంట తప్పనిసరిగా ఉంచుకొమని చెప్పారు.అంతే కాకుండా ఆరోగ్యంగా ఉండాలి అంటే మనం ఎలాంటి ఆహారం తీసుకోవాలి అవి తీసుకోవడం వల్ల వచ్చే ప్రయోజనాల గురించి తెలిపారు.అదే విధంగా సిబిఐటి కళాశాలలో రెండవ సంవత్సరం ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ చదువుతున్న విద్యార్థిని ఉష మాట్లాడుతూ బ్లడ్ లెవెల్స్ మరియు బ్లడ్ గ్రూప్ గురించి వివరిస్తూ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సిబిఐటి కళాశాల విద్యార్థినులు, తదితరులు పాల్గొన్నారు.

## అభ్యాసకులారా ఆలోచించండి- ప్రముఖ పర్యావరణవేత్త భాస్కర్ నాయుడు



**పుట్టపర్తి: ప్రజా జ్యోతి న్యూస్: ఏప్రిల్ 28:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు మీడియా తో మాట్లాడుతూ మనం ఈ లోకంలో వివిధ అభ్యాసములు ఎందుకు చేస్తున్నాం ఎందుకు జ్ఞానాన్ని విద్యను పొందుటకు అంతగా తపన పడుతున్నామంటే అజ్ఞానాన్ని అంధకారాన్ని అవిద్యను నశింపచేసుకుని భగవంతుని పొందడానికి మరి మనందరం మన మనసును దృష్టిని దేని మీద కేంద్రీకరిస్తున్నాం ఒక్కసారి ఆలోచించాలి కళాశాలల్లో యూనివర్సిటీల్లో ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థులు పూర్తి శ్రద్ధతో జ్ఞానాన్ని పొందిన రోజు అజ్ఞానం నశించి పోదా పరమాత్మను చేరుకొనుటకు అర్హత సాధించరా మరి ఎందుకు ఈ వెనుకబాటుతనం అలసత్వం ఒక్కసారి ఆలోచించండి యోగా ప్రాణాయామం ధ్యానం మంత్ర యంత్ర తంత్ర ఔషధ అస్త్ర శాస్త్రాలు అనే విద్యలను ఆర్జించుటకు తక్షణమే సమయాన్ని కేటాయించమని ఎందుకు కోరుతున్నానంటే. మనుషులలో పరిపక్వత తొందరగా వస్తుంది ఉత్తమ సమాజం ఏర్పడుతుంది అ విద్య నశించి ఆనందంగా జీవిస్తారు అందుకే ఈ తపన ప్రముఖ పర్యావరణవేత్త రాజుయోగి డాక్టర్ భాస్కర్ నాయుడు

## పెట్రోల్, డీజిల్ పై ఫేస్బుక్, వాట్సాప్ లలో తప్పుడు ప్రచారం చేరవేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

వీరభద్ర స్వామి



**గుంతకల్లు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** పెట్రోల్, డీజిల్ పై ఫేస్బుక్, వాట్సాప్ లలో తప్పుడు ప్రచారం చేరవేస్తున్న వారిని పోలీసులు గుర్తించి కఠినంగా శిక్షించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు వీరభద్ర స్వామి పేర్కొన్నారు. మంగళవారం గుంతకల్లు సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో స్థానిక పొట్టి శ్రీరాములు సర్కిల్లో సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ఎండి గౌస్ అధ్యక్షతన నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వీరభద్ర స్వామి హాజరై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో సోషల్ మీడియాలో అబద్ధాలకు నిలువు టధంగా మారినది. వాట్సాప్, ఫేస్బుక్ లలో 15 రోజుల నుండి పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడింది అని ప్రజల కు సమాచారం అందగా లీటర్ కొట్టించుకునే వ్యక్తి కూడా 15 లీటర్లు బండ్లు కొట్టించుకుంటున్నారు. ఎందుకు అంటే, ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా కన్న సోషల్ మీడియా క్షేత్రస్థాయిలోకి సమాచారం తొందరగా చేరుకుంటుంది. అలా అని కొంతమంది సోషల్ మీడియా లో అనేక సమాచారాలు పెడుతున్నారు.ప్రజల కి అవసరమైన పెట్రోల్, డీజిల్ నిలువలు అయిపోయినాయి అని సోషల్ మీడియాలో రావడంతో ప్రతి ఒక్కరూ 15 రోజులుగా రాష్ట్రంలో ఉండు 1410 పెట్రోల్ బంకులు క్యూ కట్టడం జరిగింది. ఉద్యోగానికి పోయేవారు, ఆటోలు నడుపు కుంతున్నవారు, రైతు పనుల కు ట్రాక్టర్లు ఉపయోగించుకునే వారు, ఫోర్ వీలర్లు నడుపు కుంతున్నవారు, నిత్యవసర సరుకులు ఒక ప్రాంతాల నుంచి ఇంకో ప్రాంతానికి తరలించువారు, స్కూల్ ఆటోలు, ట్రాన్స్పోర్ట్ వారు, వీధి వ్యాపారస్తుల వారికి ప్రధానంగా డీజిల్ ఉంటేనే జీవితబండి నడిచేది. ఇలాంటి పరిస్థితుల్లో పక్కన ఉన్న రాష్ట్రాల్లో తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల లో ఈ పరిస్థితి లేదు. కేవలం ఆంధ్రప్రదేశ్లోని ఈ పరిస్థితి వచ్చింది. దీన్ని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. ఇప్పటికైనా భవిష్యత్తులో తప్పుడు ప్రచారాలు అపద్దాల సమాచారాలను ఫేస్బుక్, వాట్సాప్ ఉపయోగించుకునే వారిపై కఠిన చర్య తీసుకోవా లని సిపిఐ పార్టీగా డిమాండ్ చేస్తున్నాం. ఎంతోమంది జీవితాలతో చెలగాటమాడు తున్న వారిని కఠినంగా శిక్షించాలి కోరుతున్నాం. ఈ కార్యక్రమంలో సిపిఐ రూలర్ సహాయ కార్యదర్శి రామాంజ నేయులు యాదవ్ ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి పిసీ కుల్లాయప్ప, సిపిఐ పట్టణ కమిటీ సభ్యులు చిదంబరం, రైతు సంఘం నాయకుడు ఉమర్ భాష, ప్రజానాట్య మండలి పట్టణ కార్యదర్శి పుల్లయ్య, ఏఐటీయూసీ చూసి నాయకులు గురు స్వామి, ఆటో అంజి, షబ్బీర్, శరత్ బాబు, మొదలగు వారు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో మజ్జిగ పంపిణీ



**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 28** మండలంలోని రామనపల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకురాలు రమణ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో ఉపాధి కూలీలకు మంగళవారం మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కమలాపురం యువ శాసనసభ్యులు . పుత్త కృష్ణ చైతన్య రెడ్డి ఆదేశాల మేరకు సుమారు 200 మంది ఉపాధి అంకుల్ లకు మజ్జిగ, బిస్కెట్లు పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. వేసవి తాపానికి కూలీలకు మజ్జిగ ఎంతో ఉపశయం కలిగిస్తుందని అన్నారు. మజ్జిగ పంపిణీ చేయడం తనకెంతో సంతోషంగా ఉందని మరి కొంతమంది దాతలు ముందుకొచ్చి ఉపాధి కూలీలతో ఎండ తీవ్రత ఉపసంకల్పించేందుకు ముందుకు రావాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో శ్రీధర్ రెడ్డి. దేవి రెడ్డి రెడ్డి పలువురు పాల్గొన్నారు

## రాష్ట్రంలో డీజిల్, పెట్రోల్ విషయంలో కృత్రిమ కొరత సృష్టిస్తున్న కూటమి




**నంద్యాల( ఆళ్లగడ్డ)ప్రజాజ్యోతి = 28** ప్రభుత్వంలిరాష్ట్రంలో గడచిన వారం రోజులుగా డీజిల్, పెట్రోల్ కొరత పేరుతో కావాలని వాహనదారులను, ముఖ్యంగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు గత రెండు రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా పెట్రోల్ బంక్ల్లో నో స్టాక్ పేరుతో కృత్రిమ కొరతను సృష్టిస్తున్న ఘటనలు కనిపిస్తున్నాయి. ఈ విషయంపై ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కర్నూల్ పార్లమెంట్ పరిశీలకులు గంగుల ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజారెడ్డి

**ఆంధ్రజ్యోతి విలేఖరి హత్య అమానుషం**




**ప్రజా జ్యోతి, చెన్నూరు, ఏప్రిల్ 28** చిత్తూరు జిల్లా వీకోట మండలం ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేసిన నిందితులను కఠినముగా గా శిక్షించాలని జర్నలిస్టులను వేట కొడవళ్ళు లతో నరికి చంపి అటవీక పరిస్థితి వచ్చిందని జర్నలిస్ట్ జీవితాలు ఎంత ప్రమాదంలో ఉన్నాయా చేసుకోవచ్చని నిరంతరం భయంతో బతుకు లు పరిస్థితి ఏర్పడిందని జాబ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సీనియర్ కార్తికేయుడు సి రాజారెడ్డి అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని విలేకరులపై నిరంతరం ఏదో ఒక ప్రాంతంలో దాడులు జరుగుతూనే ఉన్నాయని ఇలాంటి దాడులు జరగకుండా ఉండాలంటే జర్నలిస్టుల కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. హత్య సంస్కృతిని విడనాడాలని జర్నలిస్ట్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ డిమాండ్ చేస్తుంది.

## వాల్మీకి విగ్రహ నిర్మాణానికి ఎమ్మెల్యే విరుపాక్షి భారీ విరాళం

**రూ.50000 రూపాయలు విరాళం అందించిన ఎమ్మెల్యే విరుపాక్షి**

**హోళగుంద, ఏప్రిల్ 28,ప్రజా జ్యోతి:-** సమాజానికి మార్గదర్శకుడైన వాల్మీకి మహర్షి



ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే విరుపాక్షి పిలుపునిచ్చారు.మంగళవారం హోళగుంద మండలంలోని సులువాయి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వాల్మీకి మహర్షి విగ్రహానికి ఆయన తన వంతు సహకారంగా రూ. 50,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాల్మీకి మహర్షి అందించిన రామాయణం భారతీయ సంస్కృతికి వెన్నెముక అని, ఆయన చూపిన బాటలో నడవడం మనందరి బాధ్యతని పేర్కొన్నారు.విగ్రహాల ఏర్పాటు కేవలం ఆడంబరం కోసం కాదని, అవి మన సాంస్కృతిక విలువలను కాపాడుతూ భవిష్యత్ తరాలకు ప్రేరణగా నిలుస్తాయని ఆయన తెలిపారు.మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ, వాటిని నిజ జీవితంలో అమలు చేస్తూ సమాజ అభివృద్ధికి యువత కృషి చేయాలని సూచించారు.ఎమ్మెల్యే చేసిన ఈ ఆర్థిక సాయంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రముఖులు, రాజకీయ నాయకులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంకుల్లో ఏఎస్పీ బి.హేమంత్ ఆకస్మిక తనిఖీలు





**నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు**

**బంక్ నిర్వాహకులకు హెచ్చరిక** ఎటపాక, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి): మండల పరిధిలోని నెల్లిపాకలో ఉన్న పెట్రోల్ బంకులను చింతూరు అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ బి. హేమంత్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం. కన్నపరాజుతో కలిసి బంకుల్లోని నిల్వలు, రికార్డుల నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్టాక్ రిజిస్టర్లు, లాగ్‌బుక్‌లను తనిఖీ చేసి, పెట్రోల్--డీజిల్ నిల్వలు రికార్డులకు సరిపోలుతున్నాయా అన్న అంశంపై ఆరా తీశారు. వినియోగదారులకు సరైన మోతాదులో ఇంధనం అందుతున్నదా? నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా? అని బంక్ మేనేజర్లను ప్రశ్నించారు. తనిఖీల అనంతరం బంక్ మేనేజర్లు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతిరోజూ స్టాక్ వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని, లాగ్‌బుక్‌లను ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఫైర్ ఎక్స్‌టింగిషర్లు పనిచేసే స్థితిలో ఉండాలని ఆదేశించారు. అనుమతి లేకుండా డ్రమ్ముల్లో లేదా ఇతర పాత్రల్లో భారీగా ఇంధనం నిల్వ ఉంచడం చట్టరీత్యా నేరమని హెచ్చరించిన ఆయన, నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. వినియోగదారులతో మర్యాదగా ప్రవర్తించాలని, ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు వినియోగదారుల ప్రయోజనాలను కాపాడటానికే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, బంక్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేసిన





**ఎమ్మెల్యే ఎంజిఆర్.**

**తేది. 28/04/2026.**

ప్రజాజ్యోతి రిపోర్టర్ : యం. నరేష్. పాతపట్నం నియోజకవర్గం కేంద్ర కార్యాలయంలో 3,34,573/- లక్షల రూపాయల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్ పాతపట్నం మండలం కాగువాడ గ్రామానికి చెందిన జయంతి అప్పో గారికి 91,390/- , పొట్నూరు షణ్ముఖరావు గారికి 67,479/- మరియు బడ్డుమర్రి గ్రామానికి చెందిన పొట్నూరు గజపతి కి 52,009/- ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ కొత్తూరు మండలం బలద గ్రామానికి చెందిన గొల్లంగి ప్రకాష్ రావు గారికి 48,734/- మరియు మెట్టూరు గ్రామానికి చెందిన పోతల ఆదిలక్ష్మి కి 32,756 /- ముఖ్యమంత్రి సహాయనిధి అందించిన ఎమ్మెల్యే ఎంజిఆర్ ఎల్.ఎన్.పేట మండలం కరకవలస గ్రామానికి చెందిన చింతాడ శ్రీనివాసరావు గారికి 42,205/- ముఖ్యమంత్రి సహాయ నిధి అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ధన్యవాదములు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. పాతపట్నం నియోజకవర్గంలో అనారోగ్యంతో బాధపడుతూ స్థానిక నాయకుల ద్వారా స్థానిక శాసనసభ్యులు మామిడి గోవిందరావు దృష్టికి తీసుకురాగా, ఎమ్మెల్యే ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు సిఫారసు చేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆ కుటుంబాలకు 3,34,573/- లక్షల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్థోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ప్రభుత్వం ఈ ఎన్డీఏ ప్రభుత్వం అని తెలియజేశారు.పార్టీలకు అతీతంగా కేవలం అర్హతే ఆధారంగా సీఎంఆర్ఎఫ్ నిధులు అందిస్తున్నారు. అలాగే ఈ నియోజకవర్గంలో గత పాలకులు ఏరోజైనా సీఎం సహాయనిది కోసం ఒక్క దరఖాస్తు అయిన చేయలేదని నియోజకవర్గ ప్రజలకు గుర్తు చేశారు.

## క్షీర భావనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు



**బాపట్ల ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల పట్టణానికి ఆధ్యాత్మిక ప్రతిష్ఠను తీసుకొచ్చిన శ్రీ మత్సుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి వారి 1433వ వార్షిక నవాహ్నిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉత్సవాలకు భారీగా తరలివచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రముఖులు, వివిధ శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, దాదాపు 1400 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ క్షేత్ర మహిమాన్వితాన్ని నిలబెట్టే విధంగా ఉత్సవాలను వైభవంగా నిర్వహించడం అందరి బాధ్యత అన్నారు. మే 1న జరిగే రథోత్సవానికి వేలాదిగా భక్తులు హాజరవుతారని, అందుకు అనుగుణంగా పోలీస్ శాఖ కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.భక్తులకు ప్రసాదం, తాగునీరు సమృద్ధిగా అందేలా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, రథం సాగే మార్గాల్లో ఎలాంటి అడ్డంకులు లేకుండా విద్యుత్ శాఖ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపుపై ముందస్తు ప్రణాళిక రూపొందించాలని, పట్టణంలో పారిశుధ్యం క్షీణించకుండా మున్సిపల్ సిబ్బందిని ప్రత్యేకంగా నియమించాలని తెలిపారు.ఈ సమావేశంలో తహసీల్దార్ సలీమా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, డీఎస్పీ చంద్రమౌళి, బాపట్ల టౌన్ సీఐ రాంబాబు, రూరల్ సీఐ ప్రభాకర్, ఆలయ ఈఓ, అర్చకులు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# పిఠాపురం లో సొంత పార్టీ కార్యకర్తలకే అన్యాయమా



**డబ్బు ఇవ్వకపోతే నిర్మాణాలు ఆపేస్తారా ఇది జనసేన సిద్ధాంతమా రాద్ధాంతమా లక్ష్యమా.**

**కాకినాడ జిల్లా పిఠాపురం (ప్రజా జ్యోతి)** పిఠాపురంలో పవన్ కళ్యాణ్ ఎమ్మెల్యే అయితే సామాజిక న్యాయం జరుగుతుందని సెలబ్రిటీ కదా మంచి డెవలప్ చేస్తారని ఆశించి ఆశపడి పదిమంది ప్రచారం చేసి ఓట్లువేసి గెలిపించిన సొంత కార్యకర్తలు ఇల్లుకట్టుకుం టుంటే సొంతపార్టీ నాయకు లే లంచం అడగడం ఇవ్వకపో గా నిర్మాణం ఆపివేయడం పట్టాఉన్న అధికారులు పర్మిషన్‌ఉన్న 60వేలు ఇస్తేనేనిర్మాణంచేబట్టండి కాదని కడితే కాటికి పంపిస్తాం అనే బెదిరించడం ఘటన పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహించిన పిఠాపురం నియోజకవర్గం లోనే నెలకొంది. వివరాల్లోకి వెళ్ళితే కఠారి సత్యవతి అనే సగర్ కులమునకు చెందిన పేద మహిళా జగ్గయ్య చెరువులో ఇంటి నిర్మాణం చెబుతుంటే పై తతంగం జరిగింది. పాము తన పిల్లలను తానే పొడిచుకుని తిన్నట్లుగా సొంత పార్టీ కార్యకర్తల దగ్గరే డబ్బు డిమాండ్ చేయడం పెద్ద దుమారం రేపింది. బాలిపల్లి రాంబాబు , పోలిశెట్టి చంద్రశేఖర్ అనువారు మా గృహనిర్మాణానికి లంచం ఇవ్వకపోగా ఇంటి నిర్మాణం ఆపేసారు బాబోయ్ జనసేన నాయకుడు మిమ్మల్ని చంపేసేలా ఉన్నారు మాకు రక్షణ కల్పించండి ఇంటి నిర్మాణానికి సహాయపడండి అని స్థానిక పాడా కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం నుండి దీక్షకు దిగారు .ఈ దీక్షకు సిపిఐ నాయకులు సాకా రామకృష్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా బాదితులు మీడియాతో మాట్లాడుతూ మూడు సార్లు ఇల్లు కట్టుకుందామని పనివారిని మెటీరియల్ ఏర్పాటు చేసుకుని సమయానికి బారిపల్లి రాంబాబు పోలిశెట్టి చంద్రశేఖర్ దౌర్జన్యం గా వచ్చి ఆపడం దారుణమని అధికారులు పర్మిషన్ ఇచ్చిన కేవలం లంచం గురించి నిర్మాణం ఇవ్వట్లేదని వారు వాపోయారు ఈ విషయంలో పవన్ కళ్యాణ్ కలగజేసుకుని తక్షణమే మాకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. సిపిఐ నాయకులు మాట్లాడుతూ బాధితులకు స్థానిక సొంత పార్టీ నాయకులు తో ప్రాణహాని ఉందని బాధితుల కుటుంబానికి రక్షణ కల్పించాలని అలాగే నిర్మాణానికి పోలీస్ సిబ్బందిని సెక్యూరిటీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కెమారేష్ రజాల నాగేశ్వరరావు కండవల్లి సుబ్బారావు పాల్గొన్నారు.

## విద్యార్థుల విజయంతో ఎస్ కే పి కళాశాలకు కీర్తి




**గుంతకల్లు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) వాణిజ్య విభాగం విద్యార్థులు 27వ తేదీన బి ఐ టి ఎం, బళ్ళారి, కర్ణాటక రాష్ట్రం లో “అభివృద్ధి-2026” పేరిట జరిగిన వివిధ పోటీలలో ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచి, అంతర్ రాష్ట్ర బహుమతిని గెలుపొం దడం జరిగింది. ఈ సందర్భం గా కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ .లక్ష్మయ్య విద్యార్థులను అభినందిస్తూ, చదువులలో రాణించడంతో పాటు, రాష్ట్రం లోపల మరియు వెలుపల జరిగే అనేక పోటీలలో పాల్గొని విజయాలు సాధిస్తూ, కళాశాల కీర్తి ప్రతిష్టలను ఇతర రాష్ట్రాలకు కూడా వ్యాపింప చేయడం నిజంగా ఆనంద దాయకమని తెలియజేశారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ రవిశంకర్ శర్మ, కామర్స్ విభాగం అధ్యాపకు లైన, డా. యూ. రాఘవేంద్ర ప్రసాద్, ఎన్ ఎ అల్తాఫ్, కే. రాజశేఖర్, డి శివ శంకర్, పి శ్రీనివాసులు మరియు ఇతర అధ్యాపకులు విద్యార్థులు సాధించిన ఈ కీర్తికి హర్షం వ్యక్తం చేశారు.

## మధ్యప్రదేశ్ గ్యాంగ్ అరెస్ట్ -- వరుస దొంగతనాలకు చెక్



**బాపట్ల ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లాలో సంచలనాత్మక దోపిడీ కేసులను ఛేదించిన జిల్లా పోలీసులు మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రమాదకర గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. దక్షిణాది రాష్ట్రాలతో పాటు ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లో వరుస నేరాలకు పాల్పడిన ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, భారీగా చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్, ఐపీఎస్ ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దర్యాప్తును వేగవంతం చేశారు. సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, చీరాల డీఎస్పీ ఎండి. మోయిన్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి సాంకేతిక ఆధారాలతో విచారణ జరిపారు. చీరాల 1 టౌన్ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ సిబ్బంది సహకారంతో 28 ఏప్రిల్ న నిందితులను పట్టుకున్నారు.అరెస్టైన వారు: భురు మక్వానా, (భురు సాధన్ బిల్) (40), రమేష్ మాచర్, (రేమో) (22), సంతోష్ భూరియా (24) వీరందరూ మధ్యప్రదేశ్ రాష్ట్రం, ధార్ జిల్లా గంధ్వాని తహసీల్‌కు చెందినవారు.ఈ గ్యాంగ్ బాపట్ల, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలతో పాటు గూడూరు, తెనాలి, ఒంగోలు, కావలి తదితర ప్రాంతాల్లో మొత్తం 18 చోట్ల నేరాలకు పాల్పడినట్లు అంగీకరించింది. వాటిలో 10 కేసులకు సంబంధించిన 137 గ్రాముల బంగారం, 1.5 కిలోల వెండి వస్తువులు, రూ.5 లక్షల నగదు, 4 ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం విలువ సుమారు రూ.30.88 లక్షలుగా పోలీసులు తెలిపారు.కేసు వివరాల ప్రకారం, జనవరి 27న చీరాల మండలం గాంధీనగర్‌లోని ఎం జి హెచ్ కాలనీలో కాలనీలో నివాసం ఉంటున్న బచ్చు వెంకట సుబ్బ సత్య రామాంజనేయులు ఇంటిలోకి చొరబడి, ఆయనతో పాటు ఏపీపీగా పనిచేస్తున్న ఆయన చెల్లెలిపై దాడి చేసి సుమారు 64 గ్రాముల బంగారం అపహరించారు. ఈ ఘటనపై చీరాల 1 టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.దర్యాప్తులో భాగంగా సీసీ కెమెరా ఫుటేజ్‌లు, వేలిముద్రలు, ఇతర సాంకేతిక ఆధారాలను విశ్లేషించి గ్యాంగ్‌ను గుర్తించారు. వీరు ఇంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, దాడులు చేసి బంగారం దోచుకోవడం వంటి నేరాలకు అలవాటు పడినవారని పోలీసులు వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు కర్ణాటక, కేరళ, రాజస్థాన్ రాష్ట్రాల్లో కూడా వీరిపై కేసులు నమోదయ్యాయి. ప్రధాన నిందితుడు భురు మక్వానాపై మధ్యప్రదేశ్‌లో నగదు బహుమతి కూడా ప్రకటించబడింది.కేసును విజయవంతంగా ఛేదించిన సీసీఎస్, చీరాల సబ్ డివిజన్, ఐటీ కోర్ పోలీస్ అధికారులు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.


## సోమిరెడ్డిపల్లి 2 లో రీ సర్వే గ్రామ సభ- అవగాహన ర్యాలీ



**బ్రహ్మంగారిమఠం- ప్రజా జ్యోతి ఏప్రిల్ 28** మండల కేంద్రంలోని సోమిరెడ్డి పల్లె 2 పరిధిలోభూముల రీ సర్వే చేపడుతున్నామని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇది ఒక సువర్ణ అవకాశం అని సర్వే చేసి హద్దులు చూపించి పాస్ పుస్తకాలు మంజూరు చేస్తామని తహశీల్దార్ కార్తిక్ తెలియజేశారు.రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ సాంబ శివారెడ్డి,మండల సర్వేయర్ సలీం,వి.అర్.ఓ సుధాకర్,సర్వేయర్ ప్రత్యూష, సర్వేయర్ సుధీర్,వి.అర్.ఏ లు షఫీ, ఖాసింపీరా,ఉదయ్,రైతులు పాల్గొన్నారు.

## హెబ్బటం గ్రామంలో వైభవంగా ‘ఊరు దేవర’ ఉత్సవాలు

ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే విరుపాక్షిలి



**హొళగుంద, ఏప్రిల్ 28, ప్రజా జ్యోతి న్యూస్ :-** హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో మంగళవారం ‘ఊరు దేవర’ వేడుకలు అత్యంత భక్తిశ్రద్ధలతో జరిగాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని ఆలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి గారు గ్రామాన్ని సందర్శించి, గ్రామంలో కొలువైన గ్రామ దేవత శక్తి సవరమ్మ అవ్వ వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఎమ్మెల్యే బుసినే విరుపాక్షి ప్రార్థించారు.అనంతరం ఆలయ అర్చకులు ఎమ్మెల్యే గారికి వేదాశీర్వచనాలు అందించి, తీర్థప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు,పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఇండియన్ ఆయిల్...హిందుస్తాన్ పెట్రోలియం...
# భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో అత్యవసర మాక్ డ్రిల్

**జి.కొండూరు :( ఏప్రిల్ 28,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామంలో పోలీస్ స్టేషన్ ఎదురుగా వున్నా పైప్ లైన్ వద్ద ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఖాజా), హిందుస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (న్యూజా), భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్ (ధూజా) సంస్థలు జిల్లా పరిపాలనతో కలిసి భద్రత, సన్నద్ధత మరియు అత్యవసర పరిస్థితుల సమర్థ నిర్వహణకు తమ కట్టుబాటులో భాగంగా 30.04.2026 న గురువారం లెవల్ 3 అత్యవసర మాక్ డ్రిల్ నిర్వహించనున్నారు.ఈ సందర్భంగానే. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ చీఫ్ మేనేజర్ పి.ఆనంద్ సాగర్ మాట్లాడుతూ మండల రెవెన్యూ అధికారులతో, అలాగే పోలీస్ అధికారులతో,ఫైర్ అధికారుల ఆధ్వర్యంలో మాక్ డ్రిల్ నిర్వహించబడుతుందని పి.ఆనంద్ సాగర్ తెలిపారు. అలాగే రైతులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అత్యవసర పరిస్థితుల పట్ల అవగాహన పెంచుకోవాలని తెలిపారు.ఈ మాక్ డ్రిల్ లో భాగంగా దహనశీల పదార్థాన్ని తరలిస్తున్న ట్యాంకర్ నుండి లీకేజీ ఏర్పడి, అనంతరం అగ్ని ప్రమాదం సంభవించినట్లుగా ఒక కల్పిత పరిస్థితిని ప్రదర్శిస్తారని, ఈ విన్యాసం ద్వారా వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని పరిశీలించడం, అత్యవసర ప్రతిస్పందన వ్యవస్థలను పరీక్షించడం, మరియు ఇటువంటి భారీ పారిశ్రామిక లేదా రహదారి ప్రమాదాలను సమర్థంగా ఎదుర్కొనేందుకు సన్నద్ధతను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఉంచుకున్నారన్నారు.అలాగే ప్రజలు గమనించవలసిందిగా ఏమనగా, ఇది ముందస్తుగా ప్రణాళిక చేసిన విన్యాసం మాత్రమే కాబట్టి ఎటువంటి భయాందోళనకు గురికావలసిన అవసరం లేదని,ఈ కార్యక్రమం ప్రజల భద్రత మరియు అవగాహన కోసం నిర్వహించబడుతోందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక పరిపాలన అధికారులు, అత్యవసర సేవలు, మరియు పరస్పర సహాయక భాగస్వామ్య సంస్థలు పాల్గొని సమగ్ర ప్రతిస్పందన వ్యవస్థను ప్రదర్శిస్తారన్నారు.

# చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం అనేది ప్రభుత్వ విధానం





**చెట్లను నరుకుదాం పర్యావరణాన్ని నాశనం చేద్దాం అనేది స్మగ్లర్ల నిర్ణయం. స్మగ్లర్లకు తోడు గా ఉందాం అనేది మండల ప్రజాప్రతినిధులు. అటవీ శాఖ అధికారుల సారాంశం.**

**అనంతగిరి మండలం. ఏప్రిల్ 29. ప్రజా జ్యోతి న్యూస్. రిపోర్టర్ శంకర్.** చెట్లను పెంచాలి. పర్యావరణాన్ని కాపాడాలి. పల్లెలు పచ్చగా ఉండాలిఅనే నినాదంతో రాష్ట్ర అటవీ శాఖ మంత్రి పవన్ కళ్యాణపదే పదే పత్రికల ప్రకటనల ద్వారా ప్రచారం చేస్తుంటే మరోపక్క ప్రజాప్రతినిధులు.అటవీ శాఖ అధికారులు కుమ్మక్కై కల్ప స్మగ్లర్కు సహకరిస్తూ అటవీ సంపదను ధారా దత్తం చేస్తున్నారు. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. గరుగుబిల్లి పంచాయితీ. సింగవరం గ్రామానికి సమీప ప్రభుత్వ భూములలో విలువైన అటవీ సంపద నెలకొని ఉంది. విలువైన సంపదపై ఈ మధ్యకాలంలో అక్రమ కలప స్మగ్లింగ్ వ్యాపారులు. స్థానిక ప్రజాప్రతినిధులు.కొందరు అటవీ శాఖ అధికారుల కల్లు పడ్డాయి. ఇక ఆలస్యం చేయకుండా పని ప్రారంభించి ప్రభుత్వ భూముల్లో ఉన్న విలువైన చెట్లను ఎటువంటి అనుమతులు లేకుండా అక్రమంగా నరికి ముక్కలు.ముక్కలుగా దుంగలగా చేసి స్మగ్లర్లు మైదాన ప్రాంతానికి తరలించకపోతున్నారు. వారం రోజులుగా ఈఅక్రమ వ్యాపారం బహిరంగ జరుగుతుంది. అక్రమ వ్యాపారం బహిరంగ జరగడానికి కారణం ప్రజాప్రతినిధులు. అటవీ శాఖ అధికారులే నని ప్రజల నుండి వస్తున్న ఆరోపణలు. ఇంత జరుగుతున్న అటవీ శాఖ అధికారులు ఎందుకు మౌనం వహిస్తున్నారు అనేది అర్థం కాని పరిస్థితి. అటవీ శాఖ అధికారులు మౌనం వహిస్తున్నారు అంటే కలప స్మగ్లర్లకు సహకరించినట్టేనని తేటతెల్లమవుతుంది. చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం. పల్లెల్లోపచ్చదనం ఉండాలి. ఇది అటవీ శాఖ మంత్రి నినాదం.అటవీ శాఖ మంత్రి ఆలోచనలకు విధానాలకు వ్యతిరేకంగా అధికారులు వ్యవహరిస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు అడవులను కాపాడవలసిన అధికారులే దొంగలుగా మారితే నోరులేని వృక్షాలు ఎవరికి చెప్పుకుంటాయి. వృక్షాలకు మాట్లాడే వరం భగవంతుడు ఇచ్చి ఉంటే ఇంత విలువైన అటవీ సంపద కనుమరుగవకుండా ఉంటుందనిప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిప్పు కణం అనే స్థానిక సోషల్ మీడియాలోఅన్ని పార్టీలకు సంబంధించిన రాజకీయ నాయకుల హస్తాలు ముమ్మాటికి ఉన్నాయని హల్చల్ జరుగుతుంది.

# హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

**- యుటిఎఫ్ కడప జిల్లా శాఖ విమర్శ.**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి)** ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీల అమలులో కూటమి ప్రభుత్వం విఫలమైందని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.లక్ష్మీ రాజా, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్ బాబులు ఆరోపించారు. మంగళవారం సాయంత్రం పొద్దుటూరులోని దీప్తి జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన యుటిఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథులుగా వారు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలనిచ్చిన కూటమి ప్రభుత్వం హామీల అమలులో మాట తప్పిందని విమర్శించారు. అధికారం చేపట్టగానే ఉద్యోగ, ఉపాధ్యాయులకు మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను రోడ్ మ్యాప్ ప్రకటించి ఆరు నెలల్లోగా చెల్లిస్తామని, పెండింగ్ డిఏ లను విడుదల చేస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తామని ఆర్భాటంగా హామీలిచ్చారన్నారు. కూటమి నేతల మాటలు నిజమని నమ్మి కూటమి ప్రభుత్వం గద్దెనెక్కడానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు సహకరిస్తే ఉద్యోగుల అండదండలతో గద్దెనెక్కిన కూటమి పెద్దలు ఉద్యోగుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు కావస్తున్నదని, కనీసం ప్రభుత్వం పిఆర్సీ కమిషన్ ను నియమించేందుకు ప్రయత్నించడం లేదని విమర్శించారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో నియమించిన పిఆర్సీ చైర్మన్ డాక్టర్.మన్మోహన్ సింగ్ రాజీనామా చేసి ఏడాదిన్నర కాలం కావస్తున్నా పిఆర్సీ చైర్మన్ ను నియమించేందుకు మీనమేషాలు లెక్కిస్తున్నదని విమర్శించారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలలో కేవలం 15వేల కోట్ల రూపాయలను మాత్రమే చెల్లించి, బకాయిలన్నింటినీ చెల్లించామని ప్రకటనలు చేస్తున్నారన్నారు. ఉద్యోగులకు చెల్లించాల్సిన మిగతా 25 వేల కోట్ల బకాయిల సంగతేంటని ఈ సందర్భంగా వారు ప్రశ్నించారు. డిఏలు చెల్లించకపోతే ఉద్యోగులు ఎలా జీవిస్తారని ప్రతిపక్ష హోదాలో అప్పటి ప్రభుత్వాన్ని నిలదీసిన కూటమి పాలకులు నాలుగు డీఏలను పెండింగ్ లో ఉంచిన సంగతి మర్చిపోయారా అని వారు నిలదీశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు జీవన్మరణ సమస్యగా ఉన్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం రద్దు, పాత పెన్షన్ అమలు విధానంపై ఈ రెండేళ్ల కాలంలో ఒక్క అడుగు కూడా ముందుకు పడలేద న్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల గ్రాడ్యుటీ, కమ్యూటేషన్ పూర్తిస్థాయిలో చెల్లింపులు లేవన్నారు. నాలుగేళ్లుగా సరెండర్ లీవ్ బకాయిలు చెల్లింపులకు నోచుకో లేదన్నారు. కరోనా మహమ్మరిలో మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు కారుణ్య నియమాకాలు చేపట్టడంలో కూటమి ప్రభుత్వం కరుణ చూపడం లేదన్నారు. హెల్త్ కార్డు స్కీమ్ ఆటకెక్కిందని, మెడికల్ రీయంబర్స్మెంట్ బిల్లులు సైతం సకాలంలో చెల్లింపులకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మెమో 57 అమలులో సాగదీత ధోరణి ఎందుకు అవలంబిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. సూపర్ సిక్స్ పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్నామని పదేపదే ప్రకటించుకుంటున్న కూటమి ప్రభుత్వం, ఉద్యోగ, ఉపాధ్యాయులు ప్రభుత్వంలో, ప్రజలలో భాగమనే విషయాన్ని మరిచినట్టున్నారన్నారు. ఉద్యోగులు ఆగ్రహిస్తే ఏమవుతుందో చరిత్ర చెబుతుందని, ఇప్పటికైనా పాలకులు తమ వైఖరి విడనాడి 12వ పిఆర్సీని ఏర్పాటు చేయడంతో పాటు పిఆర్సీ అమలయ్యే వరకు 29 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని, ఆర్థిక బకాయిలతో పాటు పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, కారుణ్య నియామకాలను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ డిమాండ్ల సాధన కోసం యుటిఎఫ్ ఆధ్వర్యంలో రణభేరి పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు నిర్వహించామని, ఫ్యాప్టో ఆధ్వర్యంలో సైతం పోరుబాట పేరుతో రాష్ట్ర కేంద్రంలో మూడు రోజులపాటు రిలే నిరాహార దీక్షల కార్యక్రమం చేపట్టామన్నారు. అయినప్పటికీ ఉద్యోగుల సమస్యల పట్ల ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తున్నదని వారు ఆరోపించారు. సమస్యల పట్ల ప్రభుత్వం దిగి రాకపోతే తగు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. మే 31వ తేదీ లోపు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించకపోతే జూన్ మాసంలో ఛలో సెక్రటేరియట్ కార్యక్రమాన్ని నిర్వహించి సెక్రటేరియట్ ను ముట్టడిస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో యుటిఎఫ్ జిల్లా ట్రెజరర్ కె.నరసింహారావు జిల్లా కార్యదర్శులు ఎన్.కంభగిరి, పి.ఫయాజుద్దీన్, ఎం.శ్రీనివాసులు, కె.మురళీకృష్ణ, జి.గోపీనాథ్ జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్.లోకేశ్వర్ రెడ్డి, వి.వి.రమణారెడ్డి, పి.రామచంద్ర, కె.చెంచి రెడ్డి, బి.శశి కుమార్, జి.ముని రవీంద్రారెడ్డి, బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## అనిల్ అంబానీ మరో 3 వేల కోట్ల ఆస్తుల జప్తు

**న్యూఢిల్లీ :** అనిల్ అంబానీకి చెందిన మరో రూ.3 వేల కోట్ల విలువైన ఆస్తులను జప్తు చేసింది ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ). బ్యాంకులను మోసం చేసిన కేసులో మనీలాండరింగ్ జరిగిందంటూ ఆరోపిస్తున్న ఈడీ.. తాజాగా అనిల్ అంబానీ, ఆయన కుమారుడు అన్మోల్ అంబానీలకు చెందిన రూ.3,034 కోట్ల విలువైన ఖాందాల ఫామ్‌హౌస్‌ను జప్తు చేసినట్టు ఈడీ వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం(పీఎంఎల్ఏ) కింద ఆస్తులను దుర్వినియోగం చేయడంతోపాటు బ్యాంకులను మోసం చేసిన కేసులో రిలయన్స్ కమ్యూనికేషన్స్‌కు చెందిన ఆస్తులను ఈడీ జప్తు చేస్తున్నది. దీనిపై అడాగ్ ప్రతినిధి మాట్లాడుతూ..అనిల్ అంబానీ తల్లి కోకిలాబెన్ డీ అంబానీ ఆస్తులను కూడా జప్తు చేశారని పేర్కొన్నారు. ఆర్‌కామ్‌కు వ్యతిరేకంగా ఎస్బీఐ, పీఎన్‌బీ, బీవోబీ, ఎల్ఐసీలు నమోదు చేసిన కేసులపై ఇప్పటికే సీబీఐ ఎఫ్ఐఆర్‌ను దాఖలు చేసింది.



## పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలి..

**జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్**గుంతకల్లు వద్దనున్న ఐఓసిఎల్ డిపోను, గుత్తి మండలంలోని బిపిసిఎల్ డిపోను, తనిఖీ చేసిన జాయింట్ కలెక్టర్..




**గుంతకల్లు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** అనంతపురం జిల్లాలో ఎటువంటి పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ ఆదేశించారు. మంగళవారం పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి గుత్తి మండలంలోని బిపిసిఎల్ డిపోను, గుంతకల్లు వద్దనున్న నక్కనదొడ్డిలోని ఐఓసిఎల్ డిపోను జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు. ఇంధన నిల్వ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా బిపిసిఎల్ డిపోలో మరియు ఐఓసిఎల్ డిపోలో పెట్రోల్, డీజిల్ కు సంబంధించి ఇండెంట్స్ ఎన్ని వచ్చాయో, ఎన్ని పూర్తి చేశారు, అలాగే ఒక్కొక్క వాహనం ఫ్యూయల్ నింపడానికి ఎంత టైమ్ పడుతుంది, డిపోల సమయ మును పెంచి పెట్రోల్, డీజిల్ కొరత లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించా రు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పెట్రోల్, డీజిల్ నిల్వలు పుష్క లంగా ఉన్నాయని స్పష్టం చేశారు. కృత్రిమ కొరత సృష్టిం చే వదంతులను నమ్మవద్దని కోరారు. బంకులకు సకాలం లో ఇంధన సరఫరా జరగాల ని అధికారులను ఆదేశించా రు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫారెస్ట్ సెటిల్మెంట్ అధికారి జి.రామ కృష్ణారెడ్డి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఆనంద్, గుంతకల్లు తహసీల్దార్ రమాదేవి, గుత్తి ఇంచార్జి తహసీల్దార్ సూర్య నారాయణ, సిఎస్డిటి సుబ్బలక్ష్మి మరియు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వైసీపీ నేతలకు టీడీపీపై విమర్శించే అర్హత లేదు: బిర్రు గుర్రప్ప



**ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి న్యూస్ జమ్మలమడుగు** వై.ఎస్.ఆర్ కడప జిల్లా జమ్మలమడుగు పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బిర్రు గుర్రప్ప అలియాస్ సంతోష్ మాట్లాడుతూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి, ఆయన అనుచరుడు హేమాద్రి రెడ్డి చేసిన వ్యాఖ్యలు సబబు కాదన్నారు. టీడీపీ పార్టీని మోసం చేసి, అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్సీ, మండల డిప్యూటీ చైర్మన్ పదవులు అనుభవించి, పార్టీ ప్రతిపక్షంలోకి వచ్చిన తర్వాత దూరమై వైసీపీలో చేరిన వారు ఇప్పుడు టీడీపీపై విమర్శలు చేయడం విచారకరమన్నారు. పార్టీ కష్టకాలంలో జమ్మలమడుగు నియోజకవర్గంతో పాటు కడప జిల్లా వ్యాప్తంగా టీడీపీ జెండాను భుజాన వేసుకొని తిరిగి పార్టీకి 7 సీట్లు రావడానికి కృషి చేసిన జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, దేవగుడి కుటుంబాన్ని విమర్శించే అర్హత సతీష్ రెడ్డి, హేమాద్రి రెడ్డికి లేదని ఆయన ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో పాండులు, జి. బాబులురెడ్డి, శ్రీకాంత్, ఆది తదితరులు పాల్గొన్నారు.

## వృక్షశాస్త్ర లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం




**గుంతకల్లు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి):** స్థానిక ఎస్ కే పి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పూర్వ విద్యార్థులైన శ్రీ రవీంద్రనాథ్, శ్రీ కృష్ణ సింగ్, వృక్షశాస్త్ర విభాగంలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు, తమ వృక్షశాస్త్ర అధ్యాపకు లైన కీ.శే. రామాంజినేయులు జ్ఞాపకార్థం నగదు బహుమతు లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.లక్ష్మయ్య మాట్లాడు తూ దివంగత లెక్చరర్ రామాంజినేయులు తో తమ అనుబంధాన్ని, విచ్చేసిన పూర్వ విద్యార్థులతో తమ అనుభవాలను, హాజరైన ప్రస్తుత విద్యార్థులతో పంచుకున్నారు. భవిష్యత్తులో నేటి విద్యార్థులు కూడా బహుమతులు అందుకునే స్థాయి నుండి ఇచ్చే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. పూర్వ విద్యార్థుల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ కృష్ణ సింగ్ మరియు రవీంద్రనాథ్ విద్య యొక్క గొప్పతనాన్ని, ఆవశ్యకతను వివరించారు. కార్యక్రమం లో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ రవిశంకర్ శర్మ, వృక్ష శాస్త్ర విభాగం అధ్యాప కులు భీమలింగయ్య, వనజ, జంతు శాస్త్రం విభాగం నుంచి జమీలా బీబీ, శ్రీ నారాయణ, మైక్రోబయాలజీ నుండి అలీ అబ్బాస్ పాల్గొన్నారు.

## రోల్స్-రాయిస్‌తో సిగ్మా జట్టు




**హైదరాబాద్ :** రాష్ట్రానికి చెందిన సిగ్మా అడ్వాన్స్‌డ్ సిస్టమ్.. రోల్స్-రాయిస్‌తో జట్టుకట్టింది. ఇరు సంస్థల మధ్య కుదిరిన ఒప్పందంలో భాగంగా సిగ్మా ఏరోస్పేస్ సిస్టమ్‌కు సంబంధించిన కీలక విడిభాగాలు తయారు చేయడంతోపాటు సరఫరా చేయాల్సి వుంటుందని పేర్కొంది.ఞశీబతీఅర్ ఐవర్‌ఱఅఖ్‌ఱశీఅం ఈ ఒప్పందం విలువ రూ.3,800 కోట్ల స్థాయిలో ఉంటుందని అంచనా. అంతర్జాతీయ వ్యాపార విస్తరణలో భాగంగా రోల్స్-రాయిస్‌తో జట్టుకట్టినట్టు, తద్వారా గ్లోబల్ మార్కెట్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవడానికి దోహ దం చేయనున్నదని కంపెనీ సీఈవో, ఈడీ సునీల్ కుమార్ తెలిపారు.

# జర్నలిస్టుల ఊపిరి తీస్తే ఊరుకోం

## బద్వేల్‌లో జర్నలిస్టుల నల్ల బ్యాడ్జీల నిరసన





**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఏప్రిల్ 28: (ప్రజా జ్యోతి)** చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి విలేఖరి జగన్మోహన్ రెడ్డిని అమానుషంగా హత్య చేయడాన్ని నిరసిస్తూ, బద్వేల్ పట్టణ ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మంగళవారం సాయంత్రం భారీ నిరసన చేపట్టారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి తమ నిరసనను వ్యక్తం చేశారు. తహశీల్దార్ కార్యాలయం నుండి పోలీస్ స్టేషన్ వరకు ర్యాలీ స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ నిరసన ర్యాలీ, పట్టణంలోని ప్రధాన కూడలి అయిన ఫోర్ రోడ్ సర్కిల్ మీదుగా అర్బన్ పోలీస్ స్టేషన్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా జర్నలిస్టులు "జర్నలిస్టుల రక్షణ చట్టం అమలు చేయాలి" మరియు "జగన్మోహన్ రెడ్డి హంతకులను కఠినంగా శిక్షించాలి" అంటూ నినాదాలు చేశారు. అనంతరం అర్బన్ పోలీస్ స్టేషన్ వద్ద సీఐ రామకృష్ణ గారిని కలిసి మీడియా మిత్రులందరూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులు మాట్లాడుతూ. సమాజంలోని అక్రమాలను ఎత్తిచూపే జర్నలిస్టులపై ఇలాంటి దాడులు జరగడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు వంటిదని ఆవేదన వ్యక్తం చేశారు. మాఫియా శక్తుల ఆగడాలకు బలైపోయిన జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉండాలని కోరారు. నిందితులను తక్షణమే అరెస్ట్ చేసి, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్ష పడేలా చూడాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో బద్వేల్ నియోజకవర్గ పరిధిలోని వివిధ పత్రికలు మరియు టీవీ ఛానళ్ళకు చెందిన సీనియర్ జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు మరియు మీడియా మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మైనర్ల కు వాహనాలు ఇవ్వద్దు ఇబ్బందులు పడవద్దు



తల్లిదండ్రులకు ఏఎస్పి హేమంత్ కుమార్ కౌన్సిలింగ్





**చింతూరు ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి** మైనర్ యువతి, యువకులకు వాహనాలు ఇవ్వవద్దని, దాని ద్వారా తల్లిదండ్రులు ఇబ్బందులకు గురికా వద్దని చింతూరు ఏ ఎస్ పి హేమంత్ కుమార్ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ మేరకు చింతూరు పోలీస్ స్టేషన్ ఆవరణంలోమంగళవారం తల్లిదండ్రులకు, వారి పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ మైనర్లైన యువతీ యువకులకు వాహనాలు ఇవ్వడం, వారు డ్రైవింగ్ సరిగా రాక పోవడంతో ప్రమాదాలు జరపటం తరచూ సంఘటనలు జరుగుతున్నాయని, దీనివల్ల నూరేళ్ల జీవితం మూడు నాళ్ల ముచ్చట అవుతుందని పేర్కొన్నారు. ఇది మొదటి తప్పుగా భావిస్తున్నామని, ఇకపై మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రుల మీద కేసులు పెడతామని పేర్కొన్నారు. ఈ స్పెషల్ డ్రైవ్ లో 30 వాహనాలను సీజ్ చేసినట్లు ఎ యస్ పి పేర్కొన్నారు. చింతూరులో 15 వీఆర్పురంలో 3 మోతుగూడెంలో 3 డొంకరాయిలో 5 కూనవరం లో 4 వాహనాలు సీజ్ చేశామని, సదస్సు అనంతరం మొదటి తప్పుగా భావించి బైండోవర్ చేసి తిరిగి వాహనాలను యజమానులకు అప్పగించామని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని, హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు తప్పనిసరిగా వేసుకోవాలని, వాహనాలు నడుపుతూ మొబైల్ మాట్లాడకూడదని, రోడ్డు సిగ్నల్స్ విధిగా పాటించాలని, ఈ కార్యక్రమానికి వచ్చిన తల్లిదండ్రులతో భద్రతా నియమాలు పాటిస్తామని, మైనర్లకు వాహనాలు ఇవ్వబోమని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్, ఏఎస్ఐ మల్లికార్జున్, కోటం దొర, పోలీస్ సిబ్బంది, తల్లిదండ్రులు, చింతూరు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ మోసియా రంజిత్ గిరిజన క్రీడాకారులకు వాలీబాల్ క్రీడా సామాగ్రి పంపిణీ

క్రీడాకారులకు అండగా ఉంటానని భరోసా. అనంతగిరి మండలం.



**ఏప్రిల్ 28. ప్రజా జ్యోతి న్యూస్** .రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం . అనంతగిరి పంచాయతీ పరిధి లక్ష్మీపురంగ్రామయువ గిరిజన వాలీబాల్ క్రీడాకారులకు లక్ష్మీపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీ రంజిత్ మంగళవారం ఉచితంగా వాలీబాల్ క్రీడా సామాగ్రి పంపిణీ చేశారు. గిరిజన ప్రాంతంలో ఎక్కువగా గిరిజన క్రీడాకారులు వాలీబాల్ ఆటపై ఆసక్తి చూపుతారని గిరిజన క్రీడాకారుల ఆసక్తిని నీరుగాచకుండా స్థానిక గిరిజన ప్రజాప్రతినిధులు మరింత ప్రోత్సహిస్తే గిరిజన యువ క్రీడాకారులు ఆటల్లో రాణిస్తారని తన సహాయ సహకారాలు ఎల్లవేళలా క్రీడాకారులకు ఉంటాయని ఆయన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల ఉపాధ్యక్షుడు చిట్టం సింహాద్రి. క్రీడాకారులుతదితరులు పాల్గొన్నారు.

# హత్య కేసులో నలుగురు నిందితులు అరెస్ట్

రెండు ద్విచక్ర వాహనాలు,గొడ్డలి స్వాధీనం



**దువ్వూరు, ఏప్రిల్ 28 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలం దాసరిపల్లె గ్రామ పరిదిలో భూ గట్టు వివాదం కారణంగా జరిగిన హత్య కేసులో నలుగురు నిందితులను అరెస్టు చేసినట్లు మైదుకూరు రూరల్ సీఐ శివ శంకర్ మంగళవారం మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు.వివరాలలోకి వెళితే, దాసరిపల్లె గ్రామానికి చెందిన పిక్కిలి లక్ష్మీనారాయణ కుటుంబానికి మరియు అది గ్రామానికి చెందిన మొలకల శ్రీనివాసులు, మొలకల వీరాంజనేయులు, మొలకల వీరప్రతాపుడు కుటుంబాలకు మధ్య చాలా కాలంగా పొలం గట్టు వివాదం కొనసాగుతూ వచ్చింది.ఈ క్రమంలో 21వ తేదీన ఉదయం పదుకొండు గంటలకు జరిగిన వాగ్వాదం తరువాత, అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు పిక్కిలి వీరన్న, పిక్కిలి లక్ష్మీనారాయణ, పిక్కిలి నరసమ్మ, శీలం రామ శేషయ్య, శీలం పెద్దయ్య మరియు బోగాది నవీన్ కలిసి పదకం ప్రకారం గొడ్డలి, ఈట కట్టి మరియు కట్టెలతో మొలకల శ్రీనివాసులు, మొలకల వీరాంజనేయులు, మొలకల వీరప్రతాపుడు లపై దాడి చేసినారు. ఈ దాడిలో మొలకల శ్రీనివాసులు తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ 22వ తేది తేదీన రాత్రి 8.10 గంటలకు బెంగళూరు మణి పాల్ ఆసుపత్రి లో మృతి చెందగా, మొలకల వీరాంజనేయులు కూడా తీవ్ర గాయాలతో కడప వేదాంత ఆసుపత్రి నందు చికిత్స పొందుచున్నాడు.మంగళవారం కానగూడూరు గ్రామం సమీపంలోని ఈద్గా వద్ద వాహనాల తనిఖీ నిర్వహించగా, రెండు మోటార్ సైకిళ్లపై వస్తున్న నలుగురు ముద్దాయిలు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే వారిని వెంబడించి పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నట్లు తెలిపారు.అలాగే రెండు ద్విచక్ర వాహనాలు,గొడ్డలి దువ్వూరు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసులో నిందితులను అరెస్టు చేసి తదుపరి కోర్టులో హాజరుపరుస్తామని పోలీసులు తెలిపారు.ప్రధాన నిందితులైన పిక్కిలి లక్ష్మీ నారాయణ మరియు అతని భార్య నరసమ్మ పరారీలో ఉండగా, వారి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని మైదుకూరు రూరల్ సీఐ శివశంకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో దువ్వూరు ఎస్ఐ ధనుంజయుడు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జర్నలిస్టు హత్యను ఖండించిన ప్రెస్ క్లబ్



**కాట్రేనికోన ప్రజాజ్యోతి** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజ కవర్గం కాట్రేనికోన మండలం వీ.కోటలో ఏబీఎన్ విలేకరి జగన్మోహన్ రెడ్డిని కొంతమంది కత్తులతో హత్య చేయడాన్ని కాట్రేనికోన ప్రెస్ క్లబ్ తీవ్రంగా ఖండిం చింది. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి పాత్ర పోషించే జర్నలిస్టులపై హత్యలకు తెగబడడం క్రూరమైన చర్య అని అధ్యక్షుడు పిఎస్ నాయుడు అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ఇటువంటి నియంతృత్వ పోకడలు సరికాదన్నారు. నిందితులను వెంటనే గుర్తించి చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంబాల మహావిష్ణు, మట్టపర్తి రవీంద్రనాథ్,జగడం శ్రీనివాసరావు,గ్రంధి నానాజీ, నేలపాటి నాని బాబు, గంటి సుభాష్ చంద్రబోస్, జీ బ్రహ్మాజీ, మట్టపర్తి శ్రీహరిరావు, కొంకి రవి, జగడం శ్రీనివాస్, పివి రమణ, అయితా బత్తుల శీను బాబు, ఎన్ రాంబాబు, పండు బాబు,చక్రి, బి శ్రీను, తాడి శ్రీను, వి భైరవ స్వామి తదిత రులు పాల్గొన్నారు

## కళ్లెంలో ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలి చి రైతులతో మాట్లాడు తున్న కాకినాడ జిల్లా కలెక్టర్

కనీస మద్దతు ధరకే రైతులు తమ పంట నమ్ముకోవాలి..

-మంగళవారం జిల్లా కలెక్టర్ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి) ఏప్రిల్ :29)** కాకినాడ కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్.. తాళ్ళరేవు మండలం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా చినబాపనపల్లి గ్రామంలో ధాన్యం కళ్ళంలో అరబెట్టుకున్న రైతులతో ముచ్చటించారు. పంట కోత ఎప్పుడు, ఎలా నిర్వహించారు, హార్వెస్టింగ్ మిషన్ కు గంటకు ఎంత సోమ్ము వసులు చేస్తున్నారు, ధాన్యం అమ్మకం ఏ విధంగా చేపడతారు వంటి విషయాలు జిల్లా కలెక్టర్ నేరుగా రైతుతో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. రైతులు తాము పండించిన పంటను రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న కనీస మద్దతు ధరకే అమ్ముకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఈ సందర్భంగా సూచించారు.

## నిరు పేద విద్యార్థికి 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం.

పారిశెల్లి రామరాజు చారిటబుల్ ట్రస్ట్.

తేది. 28/04/2026.

ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం స్వర్గీయ పారశెల్లి సరస్వతి 46వ వర్ధంతి



సందర్భంగా, ఆమె జ్ఞాపకార్థం పాతపట్నం మండలం, రౌతు లక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో సహోపాధ్యాయులు బి. చిన్న బాబు అధ్యక్షతన, పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. రౌతులక్ష్మీపురం ప్రాథమికోన్నత పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న తెలివైన,నిరుపేద విద్యార్థి సింగం జ్యోతి కి, రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు 25వేల రూపాయలు చెక్కును, స్వర్గీయ పారశెల్లి సరస్వతి 46వ వర్ధంతి సందర్భంగా , ఆమె జ్ఞాపకార్థం, గ్రామ పెద్దలు అంపోలు మధు బాబు, రెడ్డి వెంకటరావు, టంకాల ధర్మారావు గార్ల చేతుల మీదుగా విద్యార్థికి అందజేయడమైనది. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ. ఈ ఆర్థిక సహాయము,విద్యార్థి భవిష్యత్తుకు చదువుకు ఎంతో ఉపయోగపడుతుందని, భవిష్యత్తులో అవసరమైతే ఇంకా ఉపయోగపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో అంపోలు మన్మధరావు, సురవరపు లోకేశ్వరరావు, బొంగు శ్రీరాములు, కొయిబర్త కోటేశ్వరరావు, తోటాడ రామారావు,ఉపాధ్యాయులు అంపోలు రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసిన నిందితుడు కి వికలాంగుల చట్టం బి. సి డి సెక్షన్లు విధించి నిందితుడి ని శిక్షించాలి.



**కాకినాడ జిల్లా (ప్రజా జ్యోతి)ఏప్రిల్ :28)** కోటనందూరు మండలం పాత కొట్టం పంచాయతీ పరిధిలో సంఘవాక గుంటూల వరలక్ష్మి దివ్యాంగురాలు చెమిటి మూగ 100% అమ్మాయి పై గత నెలరోజులు అత్యాచారం జరిగిన బాధితురాలు పోలీసులు న్యాయం జరపకపోగా. అత్యాచారం చేసిన వాణ్ణి. బెయిల్ ఇచ్చి ఇంటికి పంపిన పోలీస్ లు అత్యాచారం చేసిన నిందితు డి పై 2016 చట్టం 92.బి. సి. డి సెక్షన్లు ఎఫ్ ఐ ఆర్ లో నమోదు. దివ్యాంగుల చట్టం 2016లో సెక్షన్ 84 ప్రకారం సంబంధిత జిల్లాస్థాయి ప్రత్యేక సెక్షన్ కోర్టుకు ఇప్పించకపోవడం బాధితురాలు గూటు ల వరలక్ష్మి కి న్యాయం చెయ్యాలని కాకినాడ కలెక్టర్ హరేంధిర ప్రసాద్ వికలాంగుల సంఘ నాయకులు లెటర్ పూర్వకంగా ఇవ్వడం జరిగింది. కలెక్టర్ సానుకూలంగా స్పందించి బాధితులకు న్యాయం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా విహెచ్పిఎస్ గౌరవ అధ్యక్షులు మేడపాటి బాపిరెడ్డి బి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచు మూర్తి గోపి బీసీవై అధ్యక్షులు బంధం గణపతి వికలాంగుల హక్కుల పరిరక్షణ సేవా సమితి అధ్యక్షుడు ఉలవశెట్టి శ్రీను కాకినాడ శ్రీను పాల్గున్నారు.

# ఇంధనంపై కట్టుదిట్ట నిఘా
# పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు కలెక్టర్

**బాపట్ల ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** జిల్లాలో పెట్రోల్, డీజిల్ సరఫరాపై ఎలాంటి కొరత లేదని, ఇంధనాన్ని నల్లబజార్‌కు మళ్లించే వారిపై కఠినంగా కేసులు నమోదు చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వాసుదేవ స్పష్టం చేశారు. మంగ ళవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సరఫరా వ్యవస్థను పూర్తిగా పర్యవేక్షణలో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో 96 పెట్రోల్ బంకులు సజావుగా పనిచేస్తున్నాయని, హెచ్ పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీఎల్ సంస్థల నుంచి ఇంధనం సమృద్ధిగా అందుతున్నదని వివరించారు. కొండపల్లి ఐఓసీ డిపో నుంచి ఇండెంట్ మేరకు వాహనాల ద్వారా నిరంతర సరఫరా కొనసాగుతోందని, ప్రతిరోజూ సుమారు 250 ట్యాంకర్లు లోడింగ్ జరుగుతున్నాయని చెప్పారు. జిల్లాకు వచ్చే వాహనాలపై ప్రత్యేక నిఘా ఉంచేందుకు ఇద్దరు ఉప కలెక్టర్లను నియమించామని, జియో-లోకేషన్ ట్రాకింగ్ ద్వారా కంట్రోల్ రూమ్ నుంచి పర్య వేక్షిస్తున్నామని వెల్లడించారు. ఇటీవల 24 గంటల్లో జిల్లాకు 4.42 లక్షల లీటర్ల డీజిల్ రాగా, 2.53 లక్షల లీటర్లే వినియోగమయ్యాయని, అలాగే 2.50 లక్షల లీటర్ల పెట్రోల్ రాగా 1.62 లక్షల లీటర్లే అమ్ముడైనట్లు తెలిపారు. నిల్వలు సమృద్ధిగా ఉన్నందున ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఒకటి రెండు రోజుల్లో సరఫరా పూర్తిగా సాధారణ స్థితికి చేరుకుంటుందని ధైర్యం చెప్పారు. పెట్రోల్ బంక్‌లలో నిల్వలు తగ్గిన వెంటనే ముందస్తుగా ఇండెంట్ ఇవ్వాలని యజమానులకు ఆదేశించి నట్లు తెలిపారు. డీజిల్ 10 వేల లీటర్లు, పెట్రోల్ 5 వేల లీటర్లకు చేరినప్పుడే ఇండెంట్ ఇవ్వాలని సూచించారు. రాత్రివేళల్లో ప్రత్యేక బృందా లతో తనిఖీలు నిర్వహిస్తూ, సీసీ కెమెరాల ద్వారా కట్టు దిట్టమైన నిఘా కొనసా గుతున్నదని తెలిపారు.



ఇంధన దుర్వినియోగాన్ని అరికట్టేం దుకు క్షేత్రస్థాయిలో వీఆర్వోలు, ఉప తహసీల్దార్లను నియమించి పర్యవేక్షణ చేపట్టామని, పెట్రోల్ బంక్ యజమానులు కూడా అధికారులతో సమన్వయంగా పనిచేస్తున్నారని కలెక్టర్ చెప్పారు. ఇక బాపట్లలోని శ్రీ భావనా రాయణ స్వామి దేవస్థానం ఎదుట 153 మీటర్ల రహదారిని సుందరీక రించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఫుట్‌పాత్ ఆక్రమణలను తొలగించి, పూల మొక్కలు నాటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పిస్తామని వెల్ల డించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ మాట్లా డుతూ, ఇంధనం పక్కదారి పట్టకుండా ఉప తహసీల్దార్ల పర్యవేక్షణ కొనసాగు తోందని, వ్యవసాయ, ఆక్వా రంగాలకు అవసరమైన వారికి మాత్రమే ధృవీకరణతో సరఫరా చేస్తున్నామని తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన బంక్ యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి జమీర్ బాషా, విద్యుత్ సరఫరా సంస్థ మేనేజర్ శ్రీలక్ష్మి తదితర అధికారులు పాల్గొన్నారు.

# “జరిమానా కంటే జీవితం ముఖ్యం...హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి-సిఐ ఎన్ రమేష్”





--కాకినాడ ట్రాఫిక్ పోలీసుల వినూత్న ప్రచారం

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** “హెల్మెట్ ధరించండి-ప్రాణాలను కాపాడుకోండి” అనే నినాదంతో కాకినాడ ట్రాఫిక్ పోలీసులు వినూత్నంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఆదేశాల మేరకు ట్రాఫిక్-1 సిఐ ఎన్ రమేష్ ఆధ్వర్యంలో టౌన్ హాల్ సెంటర్ వద్ద వాహనదారులకు హెల్మెట్ ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వచ్చిన ద్విచక్ర వాహనదారులకు జరిమానా విధించడం బదులు, కొత్త హెల్మెట్లు కొనిపించి వారి తలపై ధరింపజేసి ప్రయాణించేటట్లు చైతన్యం కల్పించారు. ఈ చర్యకు వాహనదారుల నుంచి మంచి స్పందన లభించింది. ట్రాఫిక్ పోలీసులు మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించకపోవడం వల్లే రోడ్డు ప్రమాదాల్లో మరణాలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించి ప్రయాణించాల్సిన అవసరం ఉందని సూచించారు. అదేవిధంగా ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, మైనర్లతో వాహనాలు నడపించడం వంటి ప్రమాదకర అలవాట్లపై అప్రమత్తం చేశారు. బైక్ స్టంట్స్ చేయరాదని, రాష్ అండ్ నెగ్లిజెన్స్ డ్రైవింగ్ వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని హెచ్చరించారు. రెడ్ సిగ్నల్ పడినప్పుడు స్టాప్ లైన్ వెనుక వాహనాలను ఆపాలని సూచించారు. పట్టణంలో కొత్తగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ వద్ద నిబంధనలు ఉల్లంఘించిన వారికి ఆటోమేటిక్ ఈ-చలానా ద్వారా జరిమానాలు విధిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఇంధన కొరతపై ఆందోళన వ్యక్తం చేసిన ముద్రగడ గిరిబాబు

ప్రక్క రాష్ట్రాల్లో లేని సంక్షోభం ఏపీలోనే ఎందుకు..
కోతల సమయంలో డీజిల్ దొరక్క రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు
ఇంధన కొరతలేదని ప్రభుత్వం చెబుతుంటే నో స్టాక్ బోర్డులు ఎందుకు దర్శనమిస్తున్నాయి?
ఆటో డ్రైవర్ల జీవనోపాధి కూడా ఇబ్బందిగా ఉంది
నియోజకవర్గంలో మూతబడ్డ 90 శాతం బంకులు
సీఎం చంద్రబాబు చొరవ తీసుకుని ఇంధన సరఫరా చేయాలని లేఖలో డిమాండ్

**కాకినాడ జిల్లా ఏప్రిల్ 28(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్)** ప్రత్తిపాడు నియోజకవర్గంలో కొనసాగుతున్న ఇంధన కొరతపై ప్రత్తిపాడు నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ ముద్రగడ గిరిబాబు ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రవ్యాప్తంగా డీజిల్, పెట్రోల్, వంట గ్యాస్ కొరత ఏర్పడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. పెట్రోల్ బంకుల వద్ద గంటల తరబడి క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొన్నప్పటికీ ప్రభుత్వం పరిస్థితిని సమర్థవంతంగా నిర్వహించడంలో విఫలమైందని విమర్శించారు. తెలంగాణ, ఒడిశా, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో ఇంధనం సమృద్ధిగా లభిస్తుండగా, ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే ఈ సంక్షోభం ఎందుకు ఏర్పడిందో ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. “ఇంధన కొరత లేదని ప్రభుత్వం చెబుతుంటే, ప్రజలు ఎందుకు ‘నో స్టాక్’ బోర్డులు చూస్తున్నారు?” అని ప్రశ్నించారు. వ్యవసాయ పనులు ఊపందుకున్న ఈ సమయంలో రైతులకు ఇంధనం అత్యవసరమని, కోత యంత్రాలు రవాణా కోసం సరిపడా డీజిల్ అందుబాటులో లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఆటో డ్రైవర్లు కూడా తక్కువ ఇంధనంతో రోజువారీ జీవనోపాధి సాగించడం కష్టంగా మారిందన్నారు. నియోజకవర్గంలో సుమారు 90 శాతం పెట్రోల్ బంకులు మూతపడిన పరిస్థితి ఉందని, అత్యవసర అవసరాల కోసం కూడా ప్రజలు ఇంధనం పొందలేక అల్లాడుతున్నారని చెప్పారు. పెళ్లిళ్ల సీజన్‌లో జనరేటర్లకు డీజిల్ దొరకక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఉదాహరణగా వివరించారు. ఇంధన కొరతకు ప్రభుత్వం ఇరాన్ యుద్ధం, సోషల్ మీడియా ప్రచారం వంటి కారణాలు చూపడాన్ని గిరిబాబు ఖండించారు. ఇవి అసలు సమస్యను దాచే ప్రయత్నాలేనని విమర్శించారు. పెరుగుతున్న ధరలు ఇప్పటికే ప్రజలపై భారం మోపుతున్నాయని, పరిస్థితి అదుపులోకి తీసుకురాకపోతే మరింత తీవ్రతరం అయ్యే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెంటనే జోక్యం చేసుకుని ఇంధన సరఫరాను సాధారణ స్థితికి తీసుకురావాలని వైఎస్సార్సీపీ తరఫున గట్టిగా ఆయన డిమాండ్ చేశారు.



## అమ్మవారి ఆలయ వార్షికోత్సవంలో హాజరైన సిరిపురం తేజేశ్వరరావు.

తేది. 28/04/2026.



ప్రజాజ్యోతి రిపోర్టర్ :- యం. నరేష్. పాతపట్నం ఆముదాలవలస ప్రశాంతినగర్ లో శ్రీశ్రీశ్రీ భవాని అమ్మవారి ఆలయ ప్రథమ వార్షికోత్సవం ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు హాజరైన శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు బిజెపి నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు అందుకున్నారు పూజా కార్యక్రమం అనంతరం ఆలయ కమిటీ సభ్యులు దుస్సాలు వాతో సత్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాడాడ సూరపు నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు బైరా అప్పారావు ఓబిసి మెర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చిగురుపల్లి రాజేష్ రూరల్ మండల అధ్యక్షులు బెండి ప్రసాద్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


## ప్రజాజ్యో తిన్యూస్ సాలూరు సాలూరు బస్ కాంప్లెక్స్ నందు చల్లని మజ్జిగ వితరణ ప్రారంభంలి



**ప్రస్తుత వేసవి కాలం అత్యధిక ఉష్ణోగ్రతలు** నమోదవుతున్న దృష్ట్యా సాలూరు డిపో ఆర్టీసీ ఉద్యోగులు, దాతల సహకారంతో డ్రైవర్, కండక్టర్లు మరియు ప్రయాణికుల కొరకు ప్రతిరోజు చల్లని మజ్జిగ వితరణ కార్యక్రమాన్ని ఈరోజు నుంచి డిపో మేనేజర్ పి ఆచారి గారి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఇది వేధింపులపై ఆందోళన కాదు ఆత్మగౌరవ పోరాటం!

**వైద్యుడి సస్పెన్షన్‌పై ఏపీ ఆదివాసీ జేఏసీ హర్షం**



**ఎటపాక, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** లక్ష్మీపురం పీహెచ్‌సీ వైద్యుడు డా. మురళీకృష్ణను విధులనుండి సస్పెండ్ చేస్తూ, డిపార్ట్‌మెంట్‌కు సరెండర్ చేయడంపై ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జేఏసీ కేంద్ర కమిటీ ఆర్గనైజర్ మడివి నెహ్రూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మురళీకృష్ణ సభ్య సమాజంలో ఒక చీడపురుగు అని విమర్శించారు. ఆత్మగౌరవాన్ని కించపరిచారు అని అన్నారు. పాడేరు డీఎంహెచ్ఓ అండతో అడ్డదారిలో డీడీఓ అధికారాలు చేపట్టిన మురళీకృష్ణ.. మహిళా సిబ్బందిని, ఆశా వర్కర్లను కులం పేరుతో దూషిస్తూ, తీవ్ర వేధింపులకు గురిచేశారని నెహ్రూ ఆరోపించారు. “మా ఇళ్లల్లో అరుగు కూడా ఎక్కనివ్వం” అంటూ ఆదివాసీ మహిళా ఉద్యోగుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారని, ఆయన వేధింపులు తట్టుకోలేక తోటి మహిళా డాక్టర్ కూడా రాజీనామా చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం మురళీకృష్ణను పంపించడంతోనే బాధ్యత తీరిపోలేదని, ఈ అరాచకాలకు వెనుక ఉండి నడిపించిన అసలు సూత్రధారి పాడేరు డీఎంహెచ్ఓను వెంటనే ఏజెన్సీ నుండి బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ వైద్య ఆరోగ్య శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలన్నారు. ఆపత్కాలంలో ధైర్యంగా నిలబడ్డ లక్ష్మీపురం పీహెచ్‌సీ సిబ్బందికి, అండగా నిలిచిన ప్రజాసంఘాలకు ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలియజేశారు.

## చింతూరులో అర్ధరాత్రి ఆయిల్ బంకులు తనిఖీ

ఏ ఎస్ పి హేమంత్ కుమార్




**చింతూరు ఏప్రిల్ 28 ప్రజాజ్యోతి** మండలంలోని పెట్రోలు బంకులను ఏ ఎస్ పి హేమంత్ కుమార్ సోమవారం అర్ధ రాత్రి తనిఖీలు నిర్వహించారు. చట్టి లోని పెట్రోల్ బంకును ఆకస్మాత్తుగా తనిఖీలు చేశారు. పెట్రోలు, డీజిల్ కు ఎటువంటి కొరత లేదని, పెట్రోల్ బంక్ లో ఉన్న పెట్రోల్, డీజిల్ స్టాక్ రిజిస్టర్ లను, స్టాకు పరిశీలించారు. ఎటువంటి అంతరాయం లేకుండా డీజిల్, పెట్రోలు సరఫరా జరగాలని పెట్రోలు బంకు యజమానులకు, సిబ్బందికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సంతోష్ కుమార్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన వృద్ధులకు, వితంతువులకు వెంటనే కొత్త పింఛన్లు మంజూరు చేయాలి

**కూటమి ప్రభుత్వం అబద్ధపు హామీలతో కాలయాపన చేస్తోంది**

**సిపిఎం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్**

**కూనవరంలో సిపిఎం మండల కమిటీ సమావేశం**

**త్వరలో ఆందోళన చేస్తామని హెచ్చరిక**

**కూనవరం, ఏప్రిల్ 28 (ప్రజాజ్యోతి):** రాష్ట్రంలో అర్హులైన వృద్ధులకు, వితం తువులకు తక్షణమే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని సిపిఎం జిల్లా కార్య దర్శి బొప్పెన కిరణ్ డిమాండ్ చేశారు. కూనవరంలోని శ్రీ మార్త శ్రీరామమూర్తి భవన్లో సిపిఎం మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు మేకల నాగేశ్వరావు అధ్యక్షతన మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కిరణ్, కూటమి ప్రభుత్వ వైఖరిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, 2024 నుంచి ఇప్పటి వరకు రాష్ట్రంలో ఒక్కరికీ కూడా కొత్త పెన్షన్ మంజూరు చేయ లేదని విమర్శించారు. పాత పెన్షన్ దారు లతో ఫోటోలకు ఫోజులు ఇస్తూ, పబ్లిసిటీపై ఉన్న శ్రద్ధ కొత్తవారికి లబ్ధి చేకూ ర్చడంలో లేదని ఎద్దేవా చేశారు. గత రెండేళ్లుగా అర్హులైన ఎస్టీ, ఎస్సీ, బీసీ సామాజిక వర్గాలకు పెన్షన్లు ఎందుకు నిలిపివేశారో ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు."సామాజిక పెన్షన్ అంటే పేదలకు ఇచ్చే భరోసా. కానీ ఈ ప్రభుత్వం అబద్ధపు హామీలతో, కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తోంది. వయసు మళ్లిన వృద్ధులకు, ఆసరా లేని వితంతువులకు పెన్షన్ ఇవ్వడం కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల కనీస బాధ్యత. దీన్ని విస్మరించడం ఎంతవరకు సబబు" అని ఆయన ప్రశ్నించారు. కొత్త పెన్షన్లు తక్షణమే మంజూరు చేయకపోతే, వృద్ధులు మరియు వితంతు వులను ఏకం చేసి సిపిఎం ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని కిరణ్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బాబు బొర్రయ్య, జిల్లా కమిటీ సభ్యులు పాయం సీతారామయ్య, మడకం నాగమణి, మండల కమిటీ సభ్యులు పాయం సత్యనారాయణ, తెల్లం తమ్మయ్య, ఆవుల ఉపేందర్ రావు, కర్నాటి శ్రీనివాసరావు, బొగ్గ సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.



# చిత్తూరు జర్నలిస్టు హత్య పై చింతూరులో కొవ్వొత్తుల నిరసన





**నిందితులకు కఠిన శిక్ష విధించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకుల డిమాండ్లి**

**చింతూరు, ఏప్రిల్: 28( ప్రజా జ్యోతి )** చిత్తూరు జిల్లాలో ఆంధ్రజ్యోతి విలేకరిని దారుణంగా హతమార్చిన ఘటనపై చింతూరు ప్రాంత జర్నలిస్టులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతూరు డివిజన్ ఆధ్వర్యంలో కొవ్వొత్తులు వెలిగించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు, మన్యం రిపోర్టర్ సత్యా యాదవ్ మాట్లాడుతూ జర్నలిస్టుపై జరిగిన హత్య ప్రజాస్వామ్యానికి మచ్చ తెచ్చే ఘటన అని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృత జర్నలిస్టు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించి అన్ని విధాలా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే ఈ ఘటనకు బాధ్యులైన నిందితులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం ప్రత్యేక రక్షణ చర్యలు తీసుకోవాలని నాయకులు అభిప్రాయపడ్డారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే పాత్రికేయుల భద్రతకు ప్రభుత్వం హామీ ఇవ్వాలని వారు అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ చింతూరు డివిజన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, జిల్లా జాయింట్ సెక్రెటరీ మాచర్ల ప్రవీణ్ కుమార్. జిల్లా కమిటీ సభ్యులు బి కొండయ్య జిల్లా కమిటీ సభ్యుల మహమ్మద్ ఫిరోజ్ డివిజన్ ఉపాధ్యక్షులు కే కిరణ్ బాబు డివిజన్ కోశాధికారి చలికాని బాలు చింతూరు వార్త రిపోర్టర్ ఎస్ కే జానీ చింతూరు ప్రజాశక్తి విలేకర్ ఎస్కే షాజహాన్. ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ అధ్యక్షులు వి సత్యనారాయణ ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ కే ఇంతియాజ్ జిల్లా జాయింట్ సెక్రెటరీ మాచర్ల ప్రవీణ్ కుమార్ నాయకులు మరియు పలువురు జర్నలిస్టులు పాల్గొని మృత విలేకరికి నివాళులర్పించారు.

# ఘనంగా శ్రీ శ్రీ దేవి మంచానమ్మ తల్లి 11వ జాతర మహోత్సవములు

**కూనవరం ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, పోలవరం జిల్లా చింతూరు సబ్ డివిజన్ కూనవరం మండలంలో పెద్దా ఆర్కూరు గ్రామంలో వెలసియున్న శ్రీ శ్రీ దేవి మంచానమ్మ తల్లి 11వ జాతర మహోత్సవం ఘనంగా నిర్వహించబడింది. జాతరలో భాగంగా మూడో రోజున అమ్మవారు గ్రామ సమీపంలోని కొండపై ఉన్న గద్ద పైకి చేరుకొని దర్శనం కల్పించారు. ఆదివారం నుండి మంగళవారం వరకు మూడు రోజులపాటు ఈ జాతర అంగరంగ వైభవంగా జరిగింది. మొదటి రోజున అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, సోమవారం రోజున అమ్మవారికి గద్దెలు వద్ద కుంకుమ పూజలు నిర్వహించారు ఈ జాతరను అమ్మవారిని ఇలవేల్పుగా కొలుస్తున్నారు ప్రతి సంవత్సరం అర్కూర్ గ్రామం గ్రామస్తుల సహాయ సహకారములతో 11 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నారు మంగళవారం రోజున జిల్లాలోని భక్తులు కొండపై ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు ఈరోజు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిన్న అరు ణాచలం దేవస్థానం వ్యవస్థాపకులు విచ్చేసి ఉన్నారు వారికి శ్రీదేవి మాంచనమ్మ తల్లి కమిటీ వారు స్వాగతం పలికారు శివ నాగ స్వామి వారు అమ్మవారికి పసుపు కుంకుమతో పూజలు నిర్వహించారు. గౌరవ అతిథులుగా సంచార తగల మరియు ఆదివాసి జనుల పూజల పరిరక్షణ కోసం కృషి చేస్తున్న డిఎస్టి నాయకులు చెవ్వ చిత్రంజన్ హిందూ ధర్మ ప్రచార నిరంతరం సేవలందిస్తున్న చత్తీస్గఢ్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ గోపాల్ నాయుడు రంపచోడవరం జిల్లా కు చెందిన హిందూ ధర్మ ప్రచారకుడు మరియు రాష్ట్ర రామ్ నామ్ దారి అకాడ ప్రతినిధి శ్రీనివాసరావు కూనవరం మండలం బిజెపి మండల మహిళ అధ్యక్షురాలు సోయం సుధారాణి ఆలయ కమిటీ వారు మినప సీతా రామయ్య చిచ్చడి రామారావు చిచ్చటి సుబ్బరాజు ధర్మల్ అమ్మాజీ సోడే లక్ష్మిచిచ్చడి కుమారి చిచ్చడి శిరీష మరియు కమిటీ సభ్యులు పాల్గొన్నారు



## తగ్గిన పసిడి ధరలు

**న్యూఢిల్లీ :** పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. గత కొన్ని రోజులుగా పెరుగుతూ వచ్చిన పుత్తడి, వెండి ధరలు భారీగా పడిపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాలకు డిమాండ్ పడిపోవడంతోపాటు క్రూడాయిల్, డాలర్ మరింత బలోపేతం కావడం ధరలు దిగువముఖం పట్టాయి. దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల గోల్డ్ ధర రూ.1,800 తగ్గి రూ.1.54 లక్షలకు దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.1.56 లక్షలుగా ఉన్నది. పసిడితోపాటు వెండి ధర రూ.6,500 లేదా 3 శాతం తగ్గి రూ.2.44 లక్షల దిగువకు పడిపోయింది. బంగారం ధరలు మూడు వారాల కనిష్ఠ స్థాయికి పడిపోయినట్లు హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్ సీనియర్ అనలిస్ట్ సౌమిల్ గాంధీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 95.37 డాలర్లు లేదా 2 శాతం తగ్గి 4,586.50 డాలర్లకు పడిపోగా, వెండి 73 డాలర్లకు దిగొచ్చింది.



## ఎపిఎఐయంఎస్ 2.0 యాప్ గురించి రైతులకు అవగాహన

**కౌలు రైతులు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోండి**



**ఏఓ జిలాన్ బాషా** హొలహర్వి మండలం ప్రజా జ్యోతి న్యూస్ ఏప్రిల్ 28:- రైతులు అందరూ తప్పనిసరిగా ఎపిఎఐయంఎస్ 2.0 యాప్ ను మొబైల్లో డౌన్లోడ్ చేసుకుని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని హొలహర్వి మండల వ్యవసాయ శాఖ అధికారి జిలాన్ భాషా పేర్కొన్నారు. అలాగే కౌలు రైతులు గుర్తింపు కార్డులు పొందేందుకు వీఆర్వో లు,విఏఏలను కౌలు రైతులు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని ఏఓ జిలాన్ భాషా అన్నారు. మంగళవారం హలహర్వి మండల కేంద్రంలోని అర్థగేరి ,బాపురం, పచ్చారపల్లి గ్రామాల రైతులతో సమావేశం నిర్వహించి కౌలు రైతులు గుర్తింపు కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. కౌలు కార్డులు ఉండడంవల్ల ప్రభుత్వ రాయితీ, పంట రుణాలు బీమా పొందేందుకు అవకాశం ఉంటుందని అన్నారు బాపురం, పచ్చారపల్లి గ్రామ రైతులు తదితర నాయకులు పాల్గొన్నారు.

## వరద కాలువల ఆధునికరణకు ఏలూరి విజ్ఞప్తి



**పర్చూరు ఏప్రిల్ 28 (ప్రజా జ్యోతి ప్రతినిధి)** పర్చూరు నియోజకవర్గంలో సాగునీటి వ్యవస్థను బలోపేతం చేసేందుకు వరద కాలువలు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునికరణను అత్యవసరంగా చేపట్టాలని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కోరారు. ఈ మేరకు మంగళవారం మంత్రితో భేటీ అయిన ఆయన, నియోజకవర్గానికి సంబంధించిన సాగునీటి సమస్యలపై సమగ్ర నివేదికను సమర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, నాగార్జునసాగర్ ప్రాజెక్టు (ఎన్.ఎస్.పి), కృష్ణా వెస్ట్రన్ డెల్టా (కే డబ్ల్యూ డి), ఎన్ఎస్‌జేసీ ఓ, ఎం డివిజన్ పరిధిలోని పలు కాలువలు, డ్రైన్లు సంవత్సరాలుగా మరమ్మతులు లేక నిర్లక్ష్యానికి గురైందని తెలిపారు. వరద కాలువలు పూడికమట్టి, పిచ్చి మొక్కలు, దెబ్బతిన్న గట్లతో నిండి నీటి పారుదల సక్రమంగా లేకపోవడంతో వర్షాకాలంలో వరద ముప్పు పెరిగి పంటలకు నష్టం జరుగుతోందని వివరించారు.నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో ఇదే పరిస్థితి నెలకొన్నదని, ప్రతి మండలంలో అత్యవసరంగా డ్రైనేజీ, కాలువల అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో తగిన నిధులు కేటాయించి యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఈ అంశంపై సానుకూలంగా స్పందించి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని ఎమ్మెల్యే వెల్లడించారు. వేసవికాలంలోనే పనులు పూర్తి చేసి వర్షాకాలానికి ముందు సాగునీటి వ్యవస్థను సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు ఇవ్వాలని కోరారు.అదేవిధంగా, రాష్ట్రంలో అమలవుతున్న 'జలధార' పథకాన్ని నియోజకవర్గంలోని అన్ని చెరువులకు విస్తరించాలని మంత్రి నిమ్మల రామానాయుడును అభ్యర్థించారు. దీని ద్వారా భూగర్భ జలాల మట్టం పెరిగి రైతులకు దీర్ఘకాలిక ప్రయోజనాలు కలుగుతాయని తెలిపారు.కాలువలు, డ్రైన్ల శుభ్రత, మరమ్మతులు సమయానికి చేపట్టకపోతే ప్రతి ఏడాది వరద ముప్పు పెరిగి రైతులు నష్టపోతున్నారని, తక్షణ చర్యలు తీసుకుని పనులు పూర్తి చేస్తే సాగునీటి వ్యవస్థ మెరుగై వ్యవసాయ దిగుబడులు పెరుగుతాయని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు.

## ఆంధ్రజ్యోతి విలేఖరి హత్యను ఖండిస్తున్నాం -- దుండగులకు కఠినంగా శిక్షించాలి

**-- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**మదనపల్లె ఏప్రిల్ 28 ప్రజా జ్యోతి** చిత్తూరు జిల్లా వి.కోటలో ఆంధ్రజ్యోతి దినపత్రిక విలేఖరిని దారుణంగా హత్య చేయడం ప్రజాస్వామ్యంపై, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛపై జరిగిన దాడిగా ఏఐటీయూసీ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.నిజాలను వెలుగులోకి తీసుకువచ్చే జర్నలిస్టులపై దాడులు పెరగడం అత్యంత ఆందోళనకరం. ప్రజా సమస్యలపై రాస్తున్న విలేఖరిని హత్య చేయడం వెనుక ఉన్న దుండగులను, కుట్రదారులను వెంటనే గుర్తించి కఠినంగా శిక్షించాలి. ఈ ఘటనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టి ఫాస్ట్ ట్రాక్ విచారణ జరిపి నిందితులను శిక్షించాలి. పత్రికా విలేఖరులపై దాడులు ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్యలు. ఇలాంటి హత్యలు, బెది...




# గెటప్ రెడీ.. ఇక మిగిలింది యాక్షనే!

అగ్ర కథానాయకుడు చిరంజీవి మరో ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన హీరోగా కేఎస్ రవీంద్ర(బాబీ) దర్శకత్వంలో కేవీఎన్ ప్రొడక్షన్స్ పతాకంపై వెంకట్ కె.నారాయణ ఓ చిత్రాన్ని నిర్మించనున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలోని చిరంజీవి పాత్రకు సంబంధించిన లుక్ టెస్ట్ విజయవంతంగా పూర్తయింది. ఇందులో మెగాస్టార్ పవర్‌ఫుల్, స్ట్రైకింగ్ లుక్‌లో కనిపిస్తారని లుక్ టెస్ట్‌ని బట్టి అర్థమవుతున్నది. ఇప్పటికే విడుదలైన కాన్సెప్ట్ పోస్టర్‌కి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన వచ్చింది. బ్లాక్‌బస్టర్ 'వాల్తేరు వీరయ్య' తర్వాత చిరంజీవి-బాబీ కాంబినేషన్‌లో వస్తున్న ఈ రెండో చిత్రం మెగా అభిమానులకు విందు భోజనంలా ఉంటుందని సమాచారం. మాస్ ఎంటర్‌టైనర్స్ తీయడంలో సిద్ధహస్తుడైన బాబీ ఈసారి మెగాస్టార్ కోసం ఇంటెన్స్ క్యారెక్టర్‌ని డిజైన్ చేశారని, మెగాస్టార్ స్క్రీన్ ప్రెజెన్స్ మరింత ఎలివేట్ అయ్యేలా స్క్రిప్ట్‌ని సిద్ధం చేశారని, పవర్ ప్యాక్డ్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ఉంటుందని మేకర్స్ చెబుతున్నారు. ఈ సినిమాకు సంబంధించిన ముహూర్తం, రెగ్యులర్ షూటింగ్ వివరాలను మేకర్స్ త్వరలో ప్రకటిస్తారు.



# అరుదైన గౌరవం



ప్రస్తుతం యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' షూటింగ్‌లో బిజీగా ఉంది అగ్ర కథానాయిక రష్మిక మందన్న. కేరళలో జరుగుతున్న తాజా షెడ్యూల్‌లో పోరాట ఘట్టాలను తెరకెక్కిస్తున్నారు. ఇదిలావుండగా త్వరలో రష్మిక మందన్న ఓ గ్లోబల్ ఈవెంట్‌లో సందడి చేయబోతున్నది. జపాన్‌లోని టోక్యోలో జరగనున్న గ్లోబల్ యానిమే అవార్డ్స్ వేడుకలో రష్మిక మందన్న ప్రజెంటర్‌గా వ్యవహరించనుంది. ప్రపంచవ్యాప్తంగా యానిమేషన్ రంగంలో అద్భుత ప్రతిభాపాటవాలు ప్రదర్శించిన సాంకేతిక నిపుణులతో పాటు సినిమాలకు గత పదేళ్లుగా ఈ అవార్డులను ప్రదానం చేస్తున్నారు. భారత్ నుంచి ఈ ఏడాది గ్లోబల్ యానిమే వేడుకలో పాల్గొంటున్న ఏకైక భారతీయ నటి రష్మిక మందన్న కావడం విశేషం. ఇదొక అరుదైన గౌరవమని అంటున్నారు. అయితే 2024లో జరిగిన గ్లోబల్ యానిమే ఈవెంట్‌లో కూడా రష్మిక మందన్న పాల్గొన్నది. ఈ వేడుకలో భాగమైన తొలి భారతీయురాలిగా ఆమె రికార్డు సృష్టించింది. మరోమారు రష్మిక మందన్న ఈ గ్లోబల్ ఈవెంట్‌లో పాల్గొనడం ప్రాధాన్యతను సంతరించుకుంది.




# బాలీవుడ్‌లో మైథలాజికల్ జంగిల్ డ్రామా?

తమిళ అగ్ర కథానాయకుడు ధనుష్ హీరోగా బాలీవుడ్‌లో ఓ మైథాలాజికల్ జంగిల్ డ్రామా తెరకెక్కనున్నది. కోలీవుడ్ ఫిల్మ్ మేకర్ పీఎస్ మిత్రన్ దర్శకత్వం వహించనున్న ఈ చిత్రానికి బాలీవుడ్ అగ్ర దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ నిర్మాత. ఈ ప్రాజెక్ట్‌కు హీరోగా ముందు రామ్‌చరణ్‌ను అనుకున్నారట. కొన్ని కారణాల వల్ల చర్చలు కార్యరూపం దాల్చకపోవడంతో ఈ సినిమా ధనుష్ కాంపౌండ్‌కు చేరిందంటూ బాలీవుడ్ మీడియాలో వార్తలొచ్చాయి. ఓ పౌరాణిక గాథ ఆధారంగా అటవీ నేపథ్యంలో ఈ కథ సాగుతుందట. దర్శకుడు పీఎస్ మిత్రన్ తమిళంలో తెరకెక్కించిన ఇరుంబు తిరై, సర్దార్ చిత్రాలు మంచి విజయాలను అందుకున్నాయి. దీంతో పాటు భన్సాలీతో ఆయనకు ఉన్న అనుబంధం కారణంగా ఈ ప్రాజెక్ట్ మిత్రన్‌కి దక్కిందని ఇన్‌సైడ్ టాక్. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానున్నది.

# పుట్టినరోజు కానుకగా...

హీరో ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా తన అభిమానులకు ఓ కానుక ఇవ్వనున్నారు. మే 20న ఆయన బర్త్ డే. ఈ సందర్భంగా ఆయన హీరోగా నటించిన 'ఊసరవెల్లి' సినిమా రీ రిలీజ్ కానుంది. ఎన్టీఆర్ హీరోగా సురేందర్ రెడ్డి దర్శకత్వం వహించిన చిత్రం 'ఊసరవెల్లి'. తమన్నా హీరోయిన్‌గా నటించిన ఈ సినిమాలో తనికెళ్ల భరణి, ప్రకాశ్‌రాజ్, విద్యుత్ జమాల్, సాయాజీ షిండే, మురళీ శర్మ తదితరులు ఇతరపాత్రలు పోషించారు. బి. బాపినీడు సమర్పణలో శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర పతాకంపై బీవీఎస్ఎన్ ప్రసాద్ నిర్మించిన ఈ సినిమా 2011 అక్టోబరు 6న రిలీజ్ అయింది. ఈ మూవీకి దేవిశ్రీ ప్రసాద్ సంగీతం ప్లస్‌గా నిలిచింది. కాగా 'ఊసరవెల్లి' చిత్రం సుమారు పదిహేనేళ్ల తర్వాత మరోసారి ప్రేక్షకుల ముందుకొస్తోంది. మే 20న ఎన్టీఆర్ పుట్టినరోజుని పురస్కరించుకుని ఈ సినిమాని రీ రిలీజ్ చేస్తున్నారు. ఇక ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'ఎన్టీఆర్‌నీల్' (వర్కింగ్ టైటిల్). ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్‌పై కల్యాణ్‌రామ్ నందమూరి, నవీన్ యెర్నేని, రవిశంకర్ యలమంచిలి, హరికృష్ణ కొసరాజు నిర్మిస్తున్న ఈ సినిమా 2027 జూన్ 11న రిలీజ్ కానుంది.



# కింగ్ 100.. 'శివ' లుక్‌తో నాగార్జున

టాలీవుడ్ కింగ్ నాగార్జున తన వందో సినిమాను ఎంతో ప్రత్యేకంగా రూపొందిస్తున్నారు. తమిళ దర్శకుడు కార్తీక్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రం పేదరికం నుంచి సంపన్నుడిగా ఎదిగిన ఫార్ములా కథతో సాగనుందని తెలుస్తోంది. ఇందులో నాగ్ ఒక షేడ్‌లో 25 ఏళ్ల యువకుడిలా కనిపించనున్నారని సమాచారం. దాని కోసం చిరంజీవి ఆచార్యలో, రజనీకాంత్ కూలీలో వాడిన అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగిస్తున్నారట. అంటే దాదాపు శివ సినిమాలో నాగార్జున ఎలా కనిపించారో, అదే వింటేజ్ లుక్‌ను ఈ పాత్రలో మళ్లీ చూపించనున్నారు. ఆచార్య వచ్చిన సమయంలో ఈ టెక్నాలజీ ఖరీదైనది. కానీ ఇప్పుడు ఏఐ అందుబాటులోకి రావడంతో ఖర్చు తగ్గింది, దాంతో వాడకం చాలా సులభమైంది. ఇక దీంతో నాగార్జున వందో సినిమా మరింత ప్రత్యేకంగా మారే అవకాశం ఉంది. కాగా ఈ చిత్రంలో టబు ఓ కీలక పాత్రలో నటిస్తున్నారు. నాగార్జున-టబు జంట 28 ఏళ్ల తర్వాత మళ్లీ తెరపై కనిపించనుంది. గతంలో వీరిద్దరూ నటించిన నిన్నే పెళ్ళాడతా బ్లాక్ బస్టర్ హిట్‌గా నిలిచింది. చివరిగా వీరు ఆవిడా మా ఆవిడే చిత్రంలో నటించారు. ప్రస్తుతం టబు షూటింగ్‌లో పాల్గొంటున్నారు. దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే 75 శాతం పూర్తయింది. దసరా తర్వాత విడుదల చేయాలనే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. అయితే టైటిల్ నుంచి రిలీజ్ డేట్ వరకు ఏదీ ఇప్పట్లో ప్రకటించే ఉద్దేశం లేదు. సినిమా పూర్తయిన తర్వాతే ప్రచారం మొదలుపెట్టాలని నాగ్ నిర్ణయించారు. ఇలా నాగార్జున తన వందో చిత్రంపై పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టారు.



# 'ఖల్‌నాయక్ రిటర్న్స్'లో ఐటెం సాంగ్

సంజయ్‌దత్ నటించిన కల్ట్‌క్లాసిక్ 'ఖల్ నాయక్' చిత్రానికి ఇటీవలే సీక్వెల్‌ను ప్రకటించిన విషయం తెలిసిందే. 'ఖల్ నాయక్ రిటర్న్స్' పేరుతో ఇది తెరకెక్కనుంది. 'ఖల్ నాయక్'లోని 'చోళీ కే పీచే క్యా హై' పాట అప్పట్లో అత్యంత ప్రజాదరణ పొందింది. మాధురీ దీక్షిత్ నృత్యాలు యువతరాన్ని ఆకట్టుకున్నాయి. అదే సమయంలో ద్వందార్థాలతో కూడిన పాట ఇదనే విమర్శలు కూడా వచ్చాయి. ఇదిలావుండగా.. తాజా సీక్వెల్‌లో ఈ పాటను రీమిక్స్ చేయబోతున్నారట. ఇందులో తమన్నా నర్తించనుందని ప్రచారం జరుగుతున్నది. ఇప్పటికే తమన్నా పలు చిత్రాల్లో ఐటెంసాంగ్స్ చేసిన విషయం తెలిసిందే. రెండేళ్ల క్రితం 'స్త్రీ-2' చిత్రంలో తమన్నా చేసిన 'ఆజ్ కి రాత్' ప్రత్యేక గీతం విశేష ఆదరణ సొంతం చేసుకుంది. ఈ నేపథ్యంలో 'ఖల్ నాయక్ రిటర్న్స్'లో ఆమె పేరునే పరిశీలిస్తున్నారని బాలీవుడ్ టాక్.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,